AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure

aashithanews | akshithatelugudaily
బుధవారం, సెప్టెంబర్ 03, 2025 | సంపుటి : 15 సంచిక : 296 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్




# వైఎస్ స్ఫూర్తితోనే సన్నబియ్యం

రైతుల గుండెల్లో చెరగని ముద్ర

## ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ వైఎస్ చలువే

వైఎస్ కలల స్వప్నం ప్రాణహిత పూర్తికి కృషి

వైఎస్ ఆత్మ కేవీపీ: సీఎం రేవంత్







హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : రైతులకు ఉచిత విద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ మిగతా 2లో..

# అనుబంధంకు "చెల్లి"(ల్లు) చీటి





## కవితపై వేటు

కేసీఆర్ కీలక నిర్ణయం

హరీష్, సంతోష్‌లపై విమర్శలతో విభేదాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కవితపై వేటు పడింది. గులాబీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశంతో కవితను సస్పెన్షన్ వేటు వేశారు. బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తనయ ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్ కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మిగతా 2లో..

# బిఆర్ఎస్, ఎమ్మెల్సీ పదవికి రిజైన్?

అనుచరులతో కవిత చర్చలు !

నేడు మీడియాకు వెల్లడించనున్న కవిత



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె మిగతా 2లో..

# యూరియా వచ్చేసింది !

రైతులు ఆందోళన వద్దు

నిన్న ఒక్కరోజే 9వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

ఈ రోజు మరో 5వేల మెట్రిక్ టన్నులు

మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

5 రోజుల్లో పంట నష్టం సర్వే పూర్తి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు మిగతా 2లో..

# అవినీతి సంపదలో వాటాల తగాదా

కల్వకుంట్ల కుటుంబ సమస్య

ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం

కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు

పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక మిగతా 2లో..

## డెడ్‌లైన్స్ లేకుండా ఒప్పందాలకు సిద్ధమే

కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్



02

# మొన్న కాళేశ్వరం నేడు కూలిన బిఆర్ఎస్

మూడు పిల్లర్లు కూలితే..

ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు

సిబిఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి

బిజెపి ఎంపి లక్ష్మణ్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బిఆర్ఎస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మిగతా 2లో..

# అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

వరుసగా రెండోసారి ప్రకంపనలతో భారీ నష్టం

సుమారు 1400మందికి పైగా మృత్యువాత



కాబూల్,సెప్టెంబర్1: ఆఫ్ఘనిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడిరచింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య మిగతా 2లో..

# ఢిల్లీని ముంచెత్తిన యమునా వరదలు

ఉత్తరాదిలో వర్ష బీభత్సం

మళ్లీ పెరిగిన వరదలు

పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి మిగతా 2లో..







# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు

సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమికాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న మిగతా 2లో..

People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## అనుబంధంకు "చెల్లి" (ల్లు) చీటి

(మొదటిపేజీ తరువాయి)

మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలు చేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కేసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్దమయ్యారని తెలుస్తోంది.

## మొన్న కాళేశ్వరం నేడు కూలిన బిఆర్ఎస్

(మొదటిపేజీ తరువాయి)

మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటు లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పు కొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమీషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు యువత, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది. భారత రాష్ట్ర సమితి రూ. వందల కోట్లకు పడగలెత్తింది. ఇటీవల కాళేశ్వరం కూలితే.. తాజాగా భారత రాష్ట్ర సమితి కూలిపోయింది. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి. అవినీతి పరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతి పరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటున్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు

(మొదటిపేజీ తరువాయి)

నీరు చేరుతోంది. ఢిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుద్రప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూథియానాలో అత్యధికంగా 216.70 మిల్లీవిరీటర్ల వర్షపాతం నమోద్కెంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపుర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హొషియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. ఈ ఆరు జిల్లాల్లో మంగళవారం వరకూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. పంజాబ్‌లో వర్షాల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. రాష్ట్రంలోని 793 రోడ్లను మూసి వేశారు. ఈ నెల 3వరకు అన్ని విద్యాసంస్థలను మూసివేయాలని పంజాబ్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. రాజస్థాన్ రాజధాని జైపూ ర్‌తో సహా పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. రాష్ట్రంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతిచెందారు. ఒకరు నదీ ప్రవాహంలో కొట్టుకుపోయారు. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సవిరీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూ కశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామి ఇచ్చారు.

## వేలంలో 52 వేలు పలికిన లడ్డు

### దక్కించుకున్న కె.నరసింహాచారి



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :** కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 1 లో మహాదేవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలంపాట పోటాపోటీగా నడిచింది వేలంపాటలో 52 వేలకు గణేశుని మహా ప్రసాదం కైవసం చేసుకున్న సివిల్ మెటీరియల్ కాంట్రాక్టర్ కే.నరసింహ చారి. ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ 52వేలకు గణనాథుని లడ్డు కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ

### వన్ టౌన్ నూతన ఇన్స్పెక్టర్ నాగభూషణ్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రజలందరి సహకారంతో శాంతి భద్రతలు నిర్వహిస్తానని ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన నాగభూషణరావు అన్నారు. మంగళవారం. విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పోలీసు నిర్వహణ, సిబ్బందిపై ఎలాంటి ఫిర్యాదులు వస్తే తక్షణం పరిష్కరిస్తానని ఆయన అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో దొంగ తనాల నివారణ, గంజాయి మత్తు పదార్థాలు అరికట్టెందుక నిఘా పెంచుతామని ఆయన అన్నారు. ఇందుకు ప్రజా సహకారం ఉండాలని కోరారు.

# వైఎస్ స్ఫూర్తితోనే సన్నబియ్యం

(మొదటిపేజీ తరువాయి)

వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10 లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను



తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి.

# యూరియా వచ్చేసింది !

(మొదటిపేజీ తరువాయి)

చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు.

ఈ ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు



స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని

మంత్రి పునరుద్ఘాటించారు.

# డెడ్‌లైన్స్ లేకుండా ఒప్పందాలకు సిద్ధమే

### కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్

**న్యూ ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాలకు తాము సిద్ధమని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మంత్రి స్పందించారు. డెడ్‌లైన్స్ పనిచేయవని తేల్చిచెప్పారు. డెడ్‌లైన్స్ పెట్టుకొని మేం వాణిజ్య ఒప్పందాలపై ఎన్నడూ చర్చలు జరపబోం. ఇరువర్గాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం మేం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధమే అని పరిశ్రమ వర్గాలతో జరిగిన కార్యక్రమంలో గోయల్ వెల్లడించారు. మార్చిలో మొదలైన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు.. ఇప్పటివరకు ఐదు దఫాలుగా జరిగాయి. ఇవి



జరుగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మనపై సుంకాల మోత మోగించారు. దాంతో గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం కలిపి భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది. ఈ తరుణంలో ఆరవ రౌండ్ చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. మరోపక్క భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, గణనీయమైన పురోగతి ఉందని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇదే అగ్రరాజ్యం ఆగ్రహానికి కారణమైంది. మరోవైపు, రష్యా నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలవడం గమనార్హం.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

(మొదటిపేజీ తరువాయి)

సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెవిరీకండక్టర్ భవిష్యత్తును



నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెవిరీకాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తో పాటు

4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెవిరీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు తెలిపారు. సెవిరీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెవిరీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెవిరీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెవిరీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం



(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతంలో 34 కిలోవిరీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సవిరీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘానిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుటు ముడుతున్నాయి. మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హర్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

## బిఆర్ఎస్, ఎమ్మెల్సీ పదవికి రిజైన్?

(మొదటిపేజీ తరువాయి)

అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు.

ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచనున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అవినీతి సంపదలో వాటాల తగాదా

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట

ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలకు కార్పొరేట్ విద్యను అభ్యసించేందుకు ప్రజా ప్రభుత్వం లక్ష్యమని చింతలపాలెం మండల కేంద్రంలో 4.0 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన







కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నూతన భవనాన్ని ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చింత్రియాల మెయిన్ రోడ్డు నుండి కేజీబీవీ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మించాలని ,అదేవిధంగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నికోలస్ తో మంత్రి ఫోన్లో మాట్లాడి మంజూరు చేయించారు.

హుజూర్ నగర్ 40 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, హుజూర్నగర్ నియోజకవర్గంలో అగ్రికల్చర్ కళాశాల నిర్మాణానికి స్థల సేకరణ పనులు జరుగుతున్నాయని, 7:50 కోట్లతో జూనియర్ కాలేజ్,4:50 కోట్లతో డిగ్రీ కాలేజ్ నూతన భవనాలు నిర్మించడం జరుగుతున్నదనీ గతంలో తాను ఎం ఎల్ ఏ గా ఉన్న సమయంలో చింతలపాలెం మండలానికి రావడానికి సరైన రోడ్డు వసతి ఉండేది కాదని, అలాంటిది ఈ 30 సంవత్సరాల లో చింతలపాలెం మండలం సర్వతాముఖభివృద్ధితో ముందుకెళుతున్నదని మంత్రి అన్నారు. చింతలపాలెం మండలంలో నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్, ముత్యాల బ్రాంచ్ లిఫ్ట్ ఇరిగేషన్, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి తద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, చైర్మన్ వంగవీటి రామారావు, ప్రత్యేక అధికారి ప్రసన్న కుమారి, మండల తాసిల్దార్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకల శ్రీనివాస్ రెడ్డి, నంది రెడ్డి ఇంద్రారెడ్డి, సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, చింతలపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాడు వెంకటరెడ్డి, శివగంగా లిఫ్ట్ చేర్మెన్ గుడిసె వెంకట్ రెడ్డి, అంబటి రామకృష్ణారెడ్డి,సిపిఐ నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి, సృజన, వాంకుడోత్ హుస్సేన్, మాలవత్ సామ్య ,బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వై ఎస్ ఆర్ వర్ధంతి



**అక్షిత న్యూస్ మునగాల**

మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో డా:వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముకుందా పురం గ్రామస్థులు వై యస్ ఆర్ అభిమానులు,పందిరి నాగిరెడ్డి బోళ్ళ వెంకట రెడ్డి, రణబోతు అప్పిరెడ్డి లు వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి వై యస్ ఆర్ అని వారు ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ ,అన్ని వర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు ,గ్రామస్తులు, లక్ష్మయ్య,సరికొండ నాగరాజు, సుందర్ రెడ్డి,రవి,ఉపేందర్నవీన్, బ్రహ్మం సుధాకర్ రెడ్డి,సైదులు ఆదా ,పలువురు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ

**బొల్లారం బిక్షపతి**





**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణాపురం, పలివెల, రావి గూడెం,కస్తూరిబా గాంధీ విద్యాలయం మను గోడు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు వర్షాకాలము కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ,ఉన్నత పాఠశాలలో ఎల్ ఐ పి కార్యక్రమాలు ఫలవం తంగా కొనసాగించాలని సంబంధిత రిజిస్టర్ లను తనిఖీ చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక కార్యచరణ రూపొందించు కోవాలని సూచించారు.విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించారు అదేవిధంగా ఉన్నత పాఠశాలలో ఆన్లైన్ తరగతులు ఐ ఎఫ్ పి ప్యానల్ ద్వారా విద్యార్థులు తొందరగా అర్థం చేసుకుంటారని తగిన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి హెచ్ వెంకటయ్య, పలివెల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు తాటి శ్రీనివాసులు, రావి గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లం మోహన్ కస్తూరిబా గాంధీ విద్యాలయం ఎస్ ఓ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా తప్పులు లేకుండా సరి చూసుకోవాలి

**తాసిల్దార్ సరస్వతి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



ఓటర్ జాబితా తప్పులు లేకుండా బి ఎల్ వోలు సరిచూసుకోవాలని పెద్దమందడి మండల తాసిల్దార్ అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దమందడి మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ వో ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా ఓటర్ జాబితాలో డబల్ ఓటు లేకుండా సరిచేసుకోవాలని బి ఎల్ వో లకు తాసిల్దార్ సరస్వతి సూచించారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లో మృతి చెందిన ఓటర్ ను డిలీట్ చేయాలన్నారు మరొక్కసారి నూతన ఓటర్ జాబితాను పరిశీలించి తప్పులు ఉన్న స చేసుకోవాలన్నారు లేనియెడల చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలోని బిఎల్వోలు ఓటర్ జాబితా పై తగు చర్యలు తీసుకోవాలన్నారు... ఈ కార్యక్రమంలోని డిప్యూటీ తాసిల్దార్ మరియు సీనియర్ అసిస్టెంట్ గౌస్ మరియు రెవిన్యూ సిబ్బంది. వివిధ గ్రామాల బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**కోదాడ - జడ్చర్ల రోడ్డు పనుల పరిశీలన**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



జడ్చర్ల–కోదాడ హైవే విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి మంగళవారం రోడ్డు విస్తరణ కోసం తొలగించాల్సిన భవన నిర్మాణాలకు వేసిన గుర్తులను (మార్కింగ్ వేసిన) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం డబ్బులు అందాయా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నిర్మాణం కోల్పోతున్న నష్ట




పరిహారం పొందిన ఇళ్ల, దుకాణాల యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనం కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటైన్ నిర్మించ నున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, ఆర్ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్ పాల్గొన్నారు.

## అల్వాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ్ కమిటీ యూత్ గణేష్ దగ్గర గొర్రెల కాపరుల అన్నదాన కార్యక్రమం

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో గణేష్ విగ్రహం వద్ద సోమవారం విశేషమైన అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీకృష్ణ యాదవ్ కమిటీ యూత్ ప్రతిష్ఠించిన గణపతి దగ్గర 12 మంది గొర్రెల కాపరులు కలిసి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.దాతలు అందరూ ముందుగా గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో దాతలుగా పెద్ద గొల్ల నక్క తిరుపతయ్య యాదవ్, నక్క కథల్ యాదవ్, గొనికాడి నరేందర్ యాదవ్, ఏర్పుల రాములు యాదవ్, బొందల తిరుపతి యాదవ్, నాగన్న యాదవ్, టంకరి రాములు యాదవ్, టంకరి రమేష్ యాదవ్, పెద్ద సొడన్న యాదవ్, రాజపేట కొండన్న, వంగూరు వెంకటేష్ యాదవ్,ఉంగురు.రాములు.యాదవ్ తదితరులు పాల్గొన్నారు.దాతలు మాట్లాడుతూ "అన్నదానం అతి గొప్ప దానం. ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం ద్వారా పొందే పుణ్యం అపారం" అని పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ సేవా కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, "ఇలాంటి మంచి సేవా





కార్యక్రమాలు ప్రతి ఏడాది జరిగితే గ్రామానికి ఎంతో మేలని" అభిప్రాయపడ్డారు.

## వినాయక మండపాలను సందర్శించిన కృష్ణమూర్తి చారి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎల్ఐజీ భారతి నగర్ ఉత్సవ కమిటీ వినాయక మండపాన్ని దర్శించుకుని వినాయకుని విగ్రహం కొరకు 10,022 రూపాయలు విరాళంగా అందించారు, రామచంద్రపురం బొంబాయి కాలనీ, వార్ యువసేన వినాయకుని దర్శించుకుని యువసేన సభ్యులకు 5,000 రూపాయల చెందాను అందజేశారు. కీర్తి మహల్ రావణ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చెందాను అందజేశారు, ఎల్ఐజి కాలనీ వాయుసేన యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చందా అందజేశారు, ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట హర్షా చారి, అనిత ,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించి, ఆ వినాయకుని కృపా కటాక్షములతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## కెసిఆర్, హరీష్ రావులపై సిబిఐ విచారణకు నిరసన...

**నంగునూరు,అక్షిత ప్రతినిధి:**



కాలేశ్వరం ప్రాజెక్టు విచారణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావులపై సిబిఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేయడాన్ని నిరసిస్తూ నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఆందోళనకు దిగారు.మండలంలోని పాలమాకుల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన తెలిపారు.ఈ నిరసనలోభాగంగా సిద్దిపేట%-%హన్మకొండ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాస్తా రోకో నిర్వహించారు.దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,అనగోని లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి లు మాట్లాడుతూ, ప్రతిపక్షాలను అణచివేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.కేసీఆర్, హరీష్ రావులపై తప్పుడు కేసులు బనాయించడం ప్రజాస్వామ్య విలువలకే ప్రమాదమని పేర్కొన్నారు. ఈ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి , షరీఫ్, ఐలయ్య, వేణు చక్రవర్తి మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు,బిఆర్ఎస్ యువజన నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం..

**ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**

నర్సంపేట నియోజకవర్గంలో ఘనంగా జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, మంగళవారం పలు వార్డుల్లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలకు టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి గణనాథుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామానంద్‌తో పాటు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, గంధం నరేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవి కుమార్, చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్‌లో అబ్డోమినో

**పెల్విక్ ట్యూమర్ తొలగింపు**

**డాక్టర్.హరిన్ రెడ్డి ఇల్లూరి జనరల్ లాప్రో స్కోపిక్ సర్జరీ**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో, రాహుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో, 35 ఏళ్ల మహిళకు అరుదైన 6.5 కిలోల భారీ అబ్డోమినో–పెల్విక్ ట్యూమర్ తొలగింపు విజయవంతంగా జరిగింది.పూర్తి వివరాల ప్రకారం..31 ఆగస్టు 2025న శస్త్రచికిత్స చేయబడింది. 30 సెం.మీ పరిమాణంలో ఉన్న భారీ మాస్‌ను పూర్తిగా తొలగించారు. యూరెటర్స్, మూత్రాశయం, సిగ్మాయిడ్ కొలన్‌ను సురక్షితంగా కాపాడారు. ఎటువంటి సమస్యలు లేకుండా శస్త్రచికిత్స పూర్తయింది.రోగి ప్రస్తుతం పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్.హరిన్ రెడ్డి తెలిపారు. ఈ అరుదైన ఆపరేషన్ విజయవంతం కావడానికి మా వైద్య బృందం నైపుణ్యం సమయోచిత నిర్ణయం కారణమైంది. మా వైద్యులు: డా.హరిన్ రెడ్డి ఇల్లూరి జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ, డా.సాయి ప్రణీత్ సర్జికల్ ఆంకాలజీ, డా.ఎన్.నందనా డి.జి.ఓ విజయవంతంగా ఆపరేషన్ చేసి కణితి తీసివేయడం జరిగిందని ఆసుపత్రి వర్గాలు తెలుపుడం జరిగింది. చికిత్సఆసుపత్రి వివరాలురాహుల్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్కొత్తకోట,వనపర్తిజిల్లా. ఈ సందర్భంగా పేషంట్ బంధువులు ఆపరేషన్ చేసినా డాక్టర్ల బృందానికి తెలపడం జరిగింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# ఉగ్రవాదంపై ఉక్కు పిడికిలి

*ఆ ముగ్గురు ఒక్కటిగా కలిసి నిలిచారు. భారత్, రష్యా, చైనా దేశాల ఆత్మీయ కలయిక. దేశాల నడుమ ప్రపంచ శాంతికి సంకేతం. మోడీ, పుతిన్, జిన్ పింగ్‌ల జోడి .. షాంఘై సదస్సు దౌత్య విజయంగా పరిగణించవచ్చు. ఇది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చుక్కెదురు. షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియాకు ఆశించిన ఫలితాలు వచ్చాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్థితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్, పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియ తిరిగారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓ రకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.*



ఆ ముగ్గురు ఒక్కటిగా కలిసి నిలిచారు. భారత్, రష్యా, చైనా దేశాల ఆత్మీయ కలయిక. దేశాల నడుమ ప్రపంచ శాంతికి సంకేతం. మోడీ, పుతిన్, జిన్ పింగ్ ల జోడి .. షాంఘై సదస్సు దౌత్య విజయంగా పరిగణించవచ్చు. ఇది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు చుక్కెదురు. షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియాకు ఆశించిన ఫలితాలు వచ్చాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్థితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్, పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియ తిరిగారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓ రకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉదనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్దావో షాంఘై సదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచి పెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంప దెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్దావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదికపై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటవేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్దిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చునిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావాల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావాల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకు వస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ చరిత్రలో ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానికి తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం. ఉగ్రవాదంపై ఉక్కు పిడికిలి బిగించి ప్రపంచ శాంతికి చిహ్నంగా ముందుకు కదలాల్సి ఉంది.

## భారీ స్థాయిలో గంజాయి పట్టుకున్న వరంగల్ పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో :**

వరంగల్ కమిషనరేట్ పోలీసులు నిఘా నిర్వహించి భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వలపని పట్టుకున్న గంజాయిని పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాదినపరుచుకున్న మొత్తం 23 సంచులలో గంజాయి బరువు 763.845 కిలోలు మొత్తం ఎండు గంజాయి విలువ, కేజీ 50,000 వెయ్యిలు చొప్పున, మొత్తం 3,81,92250 ఉంటుందన్నారు. నేరస్తులను తదుపరి చట్టరీత్యా తగు చర్య నిమిత్తంకేసు నమోదు చేసినారు. గంజాయి ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి,డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఆర్.ఐ శివాకేశవులు,ఏఏ ఓ సల్మాన్ పాషా,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ చందర్, మనోజ్,నాగరాజు, ఏ. ఎస్. ఐ సుబ్బిరామిరెడ్డి,కానిస్టేబుళ్ళు నజీర్ అహ్మద్, రజాన్ పాషా,రబ్బానీ,తదితర సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## అడవిదేవులపల్లిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అడవిదేవులపల్లి లో ఘనంగా జరిగాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రగణంలో కేక్ కట్ చేసి బాణా సంచారణ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ,పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే హాస్పిటల్ నిమిత్తం 50 వేల రూపాయలు మరణం చెందితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందే విధంగా జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్,కనకయ్య,జానీ పాషా,భార్గవ్,అనీల్,మసూద్ పాషా,బండి ఆది,కరుణాకర్,రాజేష్, బ్రహ్మయ్య,బాలకృష్ణ,శివ,లక్ష్మణ్,శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు

# అక్రమ కేసులు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్**

**నిరసనగా భారీ స్థాయిలో రోడ్డెక్కిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖమ్మం జెడ్ పి సెంటర్లో బిఆర్ఎస్ భారీ నిరసన ధర్నా రాస్తారోకో**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ల పేరుతో ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తే ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని అదేవిధంగా సిబిఐ పేరుతో బిజెపి-కాంగ్రెస్ లు కుట్రచేసి మా అగ్రనేత కెసిఆర్ ను టచ్ చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు సీనియర్ నాయకులు ఆర్జెసి కృష్ణ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ టేకులపల్లి ఎఫ్ఎస్సిఎస్ చైర్మన్ బి రెడ్డి నాగచంద్రారెడ్డి లు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం జెడ్పి సెంటర్లో పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రోడ్డెక్కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్లు పోరాడి సాధించిన గౌరవం కేసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లు పాలించినా తలాపున గోదారి పారుతున్న తెలంగాణ రైతులకు నీటి చుక్క ఇవ్వలేదు కానీ కేసీఆర్ రైతుల కోసం ప్రాణం పెట్టి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను నిర్మించారన్నారు. ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశ నుండే కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పుడు సీబీఐ పేరుతో కేసీఆర్ ని టార్గెట్ చేయడం చూస్తే బీజేపీ%-%కాంగ్రెస్ కలసి తెలంగాణపై దాడి చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రజలు వీరి కుట్రలను ఏ మాత్రం సహించరు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నాం అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పిసి గోష్ ఇచ్చిన నివేదికను చించి చెత్త బుట్టలో వేశారు. కొద్దిసేపటికే పోలీసులు బలవంతంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి టూ టౌన్ వన్ టౌన్ 3 టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ కుమార్ నగర కార్పొరేటర్లు మక్బూల్ దాదే అమృత పల్లా రోస్లీనా తోట గోవిందమ్మ- రామారావు శీలంశెట్టి రమా- వీరభద్రం కూరాకుల వలరాజు దండా జ్యోతి రెడ్డి రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ బుర్రి వెంకట్ పసుమర్తి రామ్మోహన్ తోట ఉమారాణి -వీరభద్రం ముక్కాల కమల రాజేష్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ మాజీ మంత్రి అజయ్ కుమార్ పిఎ కిరణ్ మాజీ కార్పొరేటర్లు నాయకులు కార్మిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల గుండె చప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి...

**వైయస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించిన టిపిసిసి కార్యదర్శి బాలమురళీకృష్ణ చిన్న ముదిరాజ్**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి**

దేశంలోని అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ చిన్న ముదిరాజ్ అన్నారు. మంగళవారం వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్సార్ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ,108, ఫీజురీయింబర్స్‌మెంట్,రైతులకు ఏకకాలంలో రుణమాఫీ,ఉచిత కరెంట్,1 కె కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు,పేదలకు భూ పంపిణీ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,సాగునీటి ప్రాజెక్టులు,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటు ఐటీ రంగాన్ని తీసుకొచ్చి నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఇలా అనేక సంక్షేమ పథకాలకు ప్రాణం పోసిన మహానీయుడు దివంగత వైఎస్సార్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్ లో వినాయక చతుర్థి సందర్భంగా మహాకాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమ వారం సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రనిధులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి జెనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్, స్థానిక మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వీరమల్ల వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, యలమంచి ఉదయ్ కిరణ్, పెద్ద సాంబ శివ రావు, తాండ్ర రాంచందర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్ లతో పాటు స్థానిక నాయకులు



దోర్నాల రవికుమార్ గౌడ్, కె. రాంబాబు, సురేష్ యాదవ్, కొండాఅశోక్ గౌడ్, నవీన్ నేత, బాలు మహేందర్, హరి, నాగ రాజు, రాజు, శ్రీకాంత్ రాయికోడ్, పత్తి ప్రవీణ్, నర్సింలు, సతీష్ , సుమన్, టి.సతీష్, సత్యరాజ్ , ఎస్. రాజురెడ్డి, బాయికాడి శ్రీకాంత్, హీరా వర్ణన, నరేందర్ , ఓంకార్, రాఘవేంద్ర , చందు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం కీ దాతలు గా జక్రం గంగాధర్, కన్నెబోయిన కుమార్ యాదవ్, కమలాకర్ చౌదరిలు స్వామి వారి వద్ద అన్నవితరణ కార్యక్రమంలో తమవంతు గా భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో సత్య రాజ్ జన్మదిన సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ స్వామి వారి సన్నిధిలో శాలువ కప్పి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త స్పాన్సర్ వేటలో బీసీసీఐ..

### రూ.300 కోట్ల టర్నోవర్ ఉంటేనే ఛాన్స్..!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి కొత్త జెర్సీ స్పాన్సర్ వేటలో పడింది. కేంద్ర తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్, గ్యాంబ్లింగ్ నియంత్రణ చట్టం కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు చేసుకున్న బీసీసీఐ.. టీమిండియా కొత్త స్పాన్సర్ కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఆసక్తి గల కంపెనీల నుంచి బిడ్డింగ్ స్వీకరిస్తామని తెలిపింది. స్పాన్సర్ నియమ నిబంధనల గురించిన వివరాలు సెప్టెంబర్ 2 మంగళవారం నుంచి అందుబాటులో ఉంచనుంది. అంతేకాదు దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 16 తుది గడువుగా నిర్ణయించింది బీసీసీఐ.

కొత్త స్పాన్సర్ ఎంపిక విషయంలో మాకు స్పష్టత ఉంది. ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించినందున డ్రీమ్ 11 వంటి సంస్థలతో బీసీసీఐ స్పాన్సర్‌షిప్‌ను కొనసాగించదు.





కొత్తగా అమల్లోకి వచ్చిన ఆంక్షల కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం ముగిసిపోయింది. అందుకే కొత్త స్పాన్సర్ ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ఆశావహులు సెప్టెంబర్ 16లోపు బిడ్డింగ్ వేయాలి అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించాడు.

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త స్పాన్సర్ ఎంపిక చేపట్టనుంది బీసీసీఐ. అందుకే.. స్పాన్సర్‌కు ఉండాల్సిన అర్హత ప్రమాణాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. ఆర్థికంగా, వ్యక్తిగతంగా కొన్ని లక్షణాలు ఉన్న వాటినే పరిశీలిస్తామని భారత బోర్డు స్పష్టంగా పేర్కొంది. అవేంటంటే.. గత మూడేళ్ల కాలంలో కంపెనీ టర్నోవర్ సగటున రూ.300 కోట్లు ఉండాలి. కంపెనీ నికర ఆస్తుల విలువ గత మూడేళ్లలో రూ.300 కోట్లు ఉండి తీరాలి.

#### వ్యక్తిగతంగా అయితే..

కంపెనీపై, ఆ సంస్థ యజమానిపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు. మోసాలకు పాల్పడం, ఆర్థిక నేరాల్లో భాగమవ్వడం వంటివి అన్నమాట. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆర్థికపరమైన ప్రయోజనాల్లో వైరుధ్యం ఉండకూడదు. ఏదైనా నేరం కింద రెండేళ్లకు పైగా జైలు జీవితం అనుభవించకూడదు. మరీ ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఇండియా జాబితాలో ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ఉండకూడదు.

అథ్లెటిక్స్, క్రీడా దుస్తులతో పాటు పరికరాల తయారీ కంపెనీలు బిడ్డింగ్ వేయవచ్చు. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, ఫైనాన్షియల్ సర్వీస్ అందించే కంపెనీలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆల్కహాల్ లేని శీతల పానీయాల కంపెనీలు కూడా అర్హులే. బీమా కంపెనీలతో పాటు ఫ్యాన్స్ మిక్సర్ గ్రౌండర్స్, సేఫ్టీ లాక్స్ సంస్థలు కూడా ఆసక్తి ఉంటే బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చు.

#### బిడ్డింగ్‌కు వీళ్లు అనర్హులు

ఆన్‌లైన్ మనీ గేమింగ్, బెట్టింగ్ లేదా గ్యాంబ్లింగ్‌తో సంబంధం ఉన్న కంపెనీలు. క్రిప్టో కరెన్సీకి సంబంధించిన వ్యాపారాలతో ముడిపడి ఉన్న కంపెనీలు. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ చట్టం 2025 ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్న కంపెనీలు.

యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి ముందే జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు కావడంతో టీమిండియా స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది. అయితే.. ఆసియా కప్ జరుగుతుండగానే కొత్త స్పాన్సర్‌ను వెతికే పనిలో పడింది బీసీసీఐ. తొలి పోరులో భారత్ సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో.. సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో.. సెప్టెంబర్ 19న ఒమన్‌తోతలపడనుంది.

## భారత్‌తో వన్డే సిరీస్‌కు పాట్ కమ్మిన్స్ దూరం..!

### ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా..!



**సిడ్నీ:** భారత్, న్యూజిలాండ్‌తో జరుగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లో పాట్ కమ్మిన్స్ అందుబాటులో ఉండడం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. రాబోయే యాషెస్ సిరీస్‌కు సిద్ధయ్యేందుకు పూర్తి ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్, న్యూజిలాండ్‌తో జరుగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌కు కమ్మిన్స్‌ను జట్టులోకి తీసుకోవడం లేదని.. ప్రస్తుతం రిహాబిలిటేషన్ ప్రణాళికపై దృష్టి సారిస్తాడని పేర్కొంది. కీలక సిరీస్‌లకు కమ్మిన్స్ దూరం కావడం ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ కావొచ్చు. ఇటీవల స్కాన్‌లో నడుము దిగువ భాగంలో బోన్స్‌లో ఒత్తిడి ఉన్నట్లుగా గుర్తించారు.

వన్డేలు, టీ20లో శారీరక శ్రమ ఇప్పటికే విపరీతంగా పెరగడంతో గాయం మరింత ఆందోళన కలిగిస్తున్నది. వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లకు క్రికెట్ ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్‌కు ఇప్పటికే విశ్రాంతి ఇచ్చింది. గత టెస్ట్ సిరీస్ సమయంలో వెన్నునొప్పి ఉండగా.. తీవ్రత పెరిగింది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నవంబర్‌లో యాషెస్ సిరీస్ జరుగనున్నది. నవంబర్ 21న పెర్త్‌లో మొదలుకానున్నది.

కమిన్స్ సన్నద్ధతపై బోర్డు ఆశాజనకంగా ఉంది. తొలి టెస్ట్ వరకు కోలుకుంటాడని భావిస్తుంది. అయితే, అప్పటి వరకు సన్నద్ధమవుతాడా? లేదా? అన్నది స్పష్టంగా లేదని సెలక్షన్ కమిటీ చీఫ్ జార్జ్ బెయిలీ తెలిపారు. కమిన్స్ లేకపోవడంతో మిచెల్ మార్ష్ భారత్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. అదే సమయంలో ఫాస్ట్ బౌలింగ్ భారాన్ని బెన్ ద్వార్షుయిస్, జోష్ హాజిల్‌వుడ్, సీన్ అబాట్ మోయనున్నారు. భారత్, న్యూజిలాండ్ వంటి బలమైన ప్రత్యర్థులపై ఆస్ట్రేలియా జోరు కొనసాగించే బాధ్యత వీరిపైనే ఉన్నది.

ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ మంగళవారం టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే, భారత్‌తో జరిగే మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో ఆడే అవకాశాలున్నది. కమ్మిన్స్ లేకపోవడం టీమిండియాకు ఊరట కలుగనున్నది.

### అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన

## పాక్ బ్యాటర్ అసిఫ్ అలీ

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ బ్యాటర్ ఆసిఫ్ అలీ.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. 33 ఏళ్ల ఆ క్రికెటర్ పాకిస్థాన్ తరపున 58 టీ20 మ్యాచ్‌లు, 21 వన్డేలు ఆడాడు. రెండు ఫార్మాట్లలో కలిపి 959 రన్స్ చేశాడు. దీంట్లో మూడు సెంచరీలు ఉన్నాయి. చివరి సారి అతను 2023 ఆసియా గేమ్స్‌లో జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2022, 2021 పాక్ టీ20 వరల్డ్‌కప్ జట్టులో అతను ఆడాడు. పాకిస్థాన్ జెర్సీ ధరించడం గొప్ప గౌరవంగా భావిస్తానని, దేశం తరపున ఆడడం గర్వంగా ఫీలవుతున్నట్లు తన సోషల్ మీడియా పోస్టులో తెలిపారు.

2018 ఏప్రిల్‌లో వెస్టిండీస్ తో జరిగిన టీ20లో అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది పాక్ లీగ్ క్రికెట్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు టైటిల్ గెలుచుకున్నది. ఫైనల్లో చేజింగ్ చేస్తూ ఓ దశలో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. దీంతో అతన్ను వన్డే జట్టులోకి తీసుకున్నారు.



దేశవాలీతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న లీగ్ క్రికెట్‌లో ఆడనున్నట్లు అసిఫ్ అలీ పేర్కొన్నాడు.



## బిజినెస్ Business

### ఐఫోన్ 17 సిరీస్‌కు యమ క్రేజ్..

**న్యూఢిల్లీ:** ఐఫోన్ కొత్త సిరీస్‌కు విడుదలకు ముందు నుంచే మంచి డిమాండ్ లభిస్తోంది. సెప్టెంబర్ 9వ తేదీన ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించడానికి ముందే.. అన్ని మొబైల్స్ అమ్ముడుపోయే అవకాశం ఉందని ఓ సర్వేలో వెల్లడైంది. అమెరికాలోని ఐఫోన్ యూజర్లలో 70 శాతం మంది ఐఫోన్ 17 సిరీస్‌కు అప్‌గ్రేడ్ అవ్వాలని భావిస్తున్నారని తెలిసింది.

సెప్టెంబర్ 17వ తేదీన ఐఫోన్ 17 సిరీస్ లాంచింగ్ ఈవెంట్ ఉంది. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ ప్రైజ్ కంపారిజన్ సైట్ 'సెల్‌సెల్' ఆగస్టులో ఒక సర్వే నిర్వహించింది. రెండు వేల మందికి పైగా ఐఫోన యూజర్లపై ఈ సర్వే చేసింది. ఇందులో 68.3 శాతం మంది ఐఫోన్ 17 కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. అదే గత ఏడాది ఐఫోన్ 16 విడుదలకు ముందు సర్వే నిర్వహించగా.. అప్‌గ్రేడ్ అయ్యేందుకు 61.9 శాతం మంది ఉత్సాహం చూపించారు. అంటే గతేడాదితో పోలిస్తే ఈసారి 1.4 శాతం డిమాండ్ పెరిగింది.

ఐఫోన్ 17 సిరీస్‌కు అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకునేవారిలో ఎక్కువ మంది ప్రో, ప్రో మాక్స్ మోడల్స్‌కే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని సర్వేలో తెలిసింది. ఈ మోడల్స్ కోసం 38.1 శాతం మంది యూజర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సర్వేలో సాధారణ ఐఫోన్ 17ను 16.7 శాతం మంది ఎంచుకోగా.. కొత్తగా రాబోతున్న అల్ట్రా థిన్ ఐఫోన్ 17 ఎయిర్‌ను 13.5 శాతం మంది ఎంచుకున్నారు. ఇక ఫోల్డబుల్ ఐఫోన్ కోసం కేవలం 3.3 శాతం మంది మాత్రమే ఆసక్తి చూపించారు.

ఈ సర్వేలో భాగంగా ఐఫోన్ 17 సిరీస్‌లోకి ఎందుకు అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకుంటున్నారని అడిగారు. అందుకు ప్రధానంగా 53 శాతం మంది బ్యాటరీ లైఫ్ కోసమే అని చెప్పడం గమనార్హం. దాని తర్వాత కొత్త డిజైన్, ఫీచర్ల కోసం అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకుంటున్నామని 36.2 శాతం మంది చెప్పారు. డిస్‌ప్లే టెక్నాలజీ కోసం 34.3 శాతం మంది, కెమెరా కోసం 28.1 శాతం మంది అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకుంటున్నామని సర్వేలో తెలిపారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం అప్‌డేట్ కావాలని అనుకునే వారు కేవలం 7 శాతం మంది మాత్రమే ఉన్నారు.



ఫోల్డబుల్ ఐఫోన్ విషయంలో ఇతర మొబైల్ తయారీ కంపెనీల నుంచి ఆపిల్‌కు గట్టి పోటీ ఎదురవుతోంది. వచ్చే ఏడాది 2026లోపు యాపిల్ కంపెనీ ఫోల్డబుల్ ఐఫోన్‌ను మార్కెట్‌లోకి తీసుకురాకపోతే.. 20 శాతం మంది యాపిల్ యూజర్లు శామ్‌సంగ్, 10 శాతం మంది గూగుల్ పిక్సెల్ మొబైల్ వైపు వెళ్లే అవకాశం ఉందని ఈ సర్వేలో వెల్లడైంది.

## కొత్త షూస్ కలెక్షన్ విడుదల చేసిన ఎంఎస్ ధోనీ

### నెల్లూరుకు చెందిన మకీనా వినయ్ కుమార్ చౌదరికి డిస్ట్రిబ్యూటర్ ఎక్సలెన్స్ అవార్డు

### ఏషియన్ ఫుట్‌వేర్స్ భారీ విస్తరణ ప్రణాళిక

### ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది వేల దుకాణాలు




**వైజాగ్, అక్షిత ప్రతినిధి :** భారత్‌లో వేగంగా ఎదుగుతున్న ఫుట్‌వేర్ బ్రాండ్లలో ఒకటైన ఏషియన్ ఫుట్‌వేర్స్ తన బ్రాండ్ అంబాసడర్ క్రికెటర్ ఎంఎస్ ధోనీ చేతుల మీదుగా సిగ్నేచర్ రేంజ్ 'క్వాంటమ్ 2.0' పేరుతో కొత్త ప్రీమియం షూస్ కలెక్షన్‌ను విడుదల చేసింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో భారీ విస్తరణ ప్రణాళికలను కూడా ప్రకటించింది. ప్రస్తుతం 3,000 రిటైల్ ఔట్‌లెట్ల నుంచి 8,000 దుకాణాలకు విస్తరించనుంది. ప్రత్యేక బ్రాండ్ ఔట్‌లెట్ల సంఖ్యను కూడా పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విస్తరణ 2025–26 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయనుంది. ఈ కొత్త ప్రీమియం షూస్ కలెక్షన్‌లో హైపర్ కుషన్, పవర్ కిక్, మోజో మోడల్స్ ఉన్నాయి. ఇవి అత్యాధునిక, బిఐఎస్ సర్టిఫైడ్ డిజైన్, టెస్టింగ్ ల్యాబ్‌లో ఇన్–హౌస్ డిజైన్ చేయబడ్డాయి. స్టైల్, పని తీరును సమపాళ్లలో ప్రతిబింబించే ఈ మోడల్స్ గ్లోబల్ లుక్ కోరుకునే వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏషియన్ ఫుట్‌వేర్స్ ప్రధాన డిస్ట్రిబ్యూటర్లలో ఒకరైన నెల్లూరుకు చెందిన మకీనా వినయ్ కుమార్ చౌదరికి డిస్ట్రిబ్యూటర్ ఎక్సలెన్స్ అవార్డును ఎంఎస్ ధోనీ, ఏషియన్ ఫుట్‌వేర్స్ చైర్మన్ రాజీందర్ జిందాల్ చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏషియన్ ఫుట్‌వేర్స్ వ్యాపారాన్ని బలోపేతం చేయడంలో, వినియోగదారుల అనుబంధాన్ని మరింతగా పెంచడంలో సంస్థ అభివృద్ధి ప్రయాణాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో వీరి పాత్ర ఎంతో విశేషమైంది.

ఏషియన్ ఫుట్వేర్ దేశవ్యాప్తంగా తన కార్యకలాపాల విస్తరణ కోసం రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కూడా ప్రకటించింది. ప్రస్తుతం ఈ సంస్థ దేశంలో 30,000 మల్టీ బ్రాండ్ రిటైల్ స్టోర్లతో పాటు 35 ప్రత్యేక బ్రాండ్ ఔట్‌లెట్లను నిర్వహిస్తోంది. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా తమ ఉనికిని 1 లక్ష రిటైల్ ఔట్‌లెట్లు, 100 ప్రత్యేక బ్రాండ్ ఔట్‌లెట్లకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ముఖ్యంగా టైర్–2, టైర్–3 నగరాల్లో అందుబాటును పెంచడం ద్వారా, కొత్త కలెక్షన్లతో పాటు ఏషియన్ ఫుట్‌వేర్స్ వైవిధ్యమైన ఉత్పత్తులు దేశవ్యాప్తంగా లక్షలాది వినియోగదారులకు మరింత చేరువ.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

### సెన్సెక్స్ 206 పాయింట్లు డౌన్..!



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు ఉదయం లాభాల్లో మొదలైనా.. చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. మదురుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు నష్టాల్లోకి వెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. 80,520 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 70,761.14 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 80,008.50 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 206.61 పాయింట్లు పతనమై.. 80,157.88 వద్ద ముగిసింది. నిఫ్టీ 45.45 పాయింట్లు తగ్గి 24,579.60 వద్ద స్థిరపడింది. దాదాపు 2,413 షేర్లు లాభపడగా.. 1,551 షేర్లు పతనమయ్యాయి. డాలర్ ఐదు వారాల కనిష్ట స్థాయికి చేరుకుంది. బంగారం రికార్డు స్థాయికి చేరుకుంది. పెట్టుబడిదారులు ఈ వారం ఆర్థిక డేటా కోసం ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోత అంచనాలను బలోపేతం చేయనున్నది. ఈ నెల చివరలో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని మార్కెట్లు విస్తృతంగా అంచనా వేస్తున్నాయి.

25 బేసిస్ పాయింట్ల కోతకు 89శాతం అవకాశం ఉంది. కానీ, ఈ వారం డేటా పెట్టుబడిదారులు సెంట్రల్ బ్యాంక్ కోత దిశగా మొగ్గు చూపుతుందా? లేదా? అంచనా వేసేందుకు సహాయపడనున్నది. ఫెడ్ పాలసీ సమావేశానికి వారం ముందు, సెప్టెంబర్ 11న విడుదల కానున్న ఆగస్టు మాసానికి సంబంధించిన యూఎస్ ద్రవ్యోల్బణ నివేదిక, కేంద్ర బ్యాంకు దశలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. స్విస్ ఫుడ్ దిగ్గజం చీఫ్ ఎగ్జిక్యూటివ్ లారెంట్ ఫ్రీక్సేను సబార్డినేట్‌తో అక్రమ సంబంధం ఉందనే ఆరోపణలపై పదవీకాలం పూర్తి అయిన ఏడాది తర్వాత నెస్లే మంగళవారం 3శాతానికి పడిపోయింది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, రిలయన్స్, బీఈఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ లాభాల్లో ముగియగా.. టీసీఎస్, మారుతి, హెచ్‌సీఎల్ టెక్, ఎస్‌బీఐఎన్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ట్రెంట్, టాటా మోటార్స్, కొటక్ బ్యాంక్, ఏషియన్ పేయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం నష్టాల్లో ముగిశాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో గణపతి హెూమం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ బస్ డిపో వద్ద గల శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా వెలసిన గణనాధుని నవరాత్రుల సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు గణపతి హెూమం కార్యక్రమం ను ఆలయ పూజారి నాని పంతులు చే భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా ప్రతీ ఒక్కరికీ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని, భక్తి శ్రద్ధలతో నవరాత్రుల సమయంలో బొజ్జ గణపయ్య పూజిస్తే తలపెట్టిన కార్యాలు ఏ ఆటంకం లేకుండా స్వామి వారి కృపా కటాక్షముల తో దిగ్విజయం పొందుతారని శ్రావణ్ నాయుడు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఈ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా స్వామి వారి సన్నిధిలో బుధ వారం మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమం కి భక్తులు అధిక సంఖ్యలో హజరై స్వామి వారి ఆశీస్సులను అందుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం కి సేవలను అందించేగిరిస్వామి,శ్రీను,అనోఖ్,ఇంద్రనీల్,ప్రసాద్,నగేష్, అరవింద్ లతో పాటు జర్నలిస్టు బండి రామకృష్ణ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గొల్లగూడెంలో మాజీ సియం వైఎస్ ఆర్ 16వ వర్ధంతి కార్యక్రమం

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**



ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో గొల్లగూడెం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు ,పేదల సంక్షేమం పట్ల రాజశేఖర్ రెడ్డి అందించిన ప్రోత్సాహం మరియు ఆరోగ్యశ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయేలా చేస్తాయన్నారు. మనమంతా రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం వైఎస్సార్ కు ప్రత్యేక నివాళిగా భావించాలని, చరిత్రలో కొన్ని పేజీలు చాలామందికి ఉంటాయి కానీ చరిత్ర ఫలితం గర్వపడేంత గొప్ప కథలు వైఎస్సార్ లాంటి కొందరికే ఉంటాయి. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా జన హృదయాలను మించిన మహానేత ఎవరైనా ఉన్నారంటే అది ఒక వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని రైతు సంక్షేమానికి మార్గదర్శకం జలయజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాపా సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.**

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి.**





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం జరపబోయే చంద్రుగొండ పర్యటనకు సంబంధించి జిల్లా పోలీస్ శాఖ తరఫున పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వెల్లడించారు. చంద్రుగొండ లక్ష్య గార్డెన్స్‌లో సోమవారం బందోబస్తు విధులు నిర్వర్తించనున్న అధికారులు, సిబ్బందితో సమావేశమై ఎస్పీ పలు సూచనలు చేశారు. మొత్తం 1200 మంది పోలీసులు విధుల్లో పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనను ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తు నిఘా పెట్టాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

## ట్రాఫిక్ డైవర్షన్

ముఖ్యమంత్రి పర్యటన సమయంలో వాహనదారులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వి ఎం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు,తల్లాడ,ఏన్కూర్,జూలూరుపాడు మార్గం ద్వారా ప్రయాణించాలని సూచించారు. అదే విధంగా కొత్తగూడెం నుండి వి ఎం బంజర వైపుకు వెళ్ళే వాహనాలు ఏన్కూర్,తల్లాడ,కల్లూరు మీదుగా వెళ్లాలని సూచించారు. పోలీసుల సూచనలను పాటించి, ట్రాఫిక్ నియమాలను గౌరవించి సహకరించాలంటూ వాహనదారులను జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నేటి పాలకులకు ఆదర్శం వై ఎస్ ఆర్

**: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్**



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి మహానేత స్వర్గీయ డా వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు మాట్లాడుతూ మానవీయా దృక్పథంతో పేదల కోసం పనిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని,నేటి పాలకులకు వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని,మహానేత ఆశయాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు,మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్, మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో

# కాంగ్రెస్ చెలగాటం

**ఆరు నెలలుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల గోస రేవంత్ రెడ్డికి వినిపించడం లేదా ?**

**ఫీజు రీయంబర్స్, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రుల నివాసాలముట్టడి**

**పోలీసులు విద్యార్థులకు మధ్య తీవ్ర తోపులాట**

**విద్యార్థి నాయకులు అరెస్టు, పలువురికి గాయాలు.**

**అక్రమంగా అరెస్ట్ చేసి పలు పోలీస్ స్టేషన్లు కు తరలింపు, నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు.**

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల తరంగ్**





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్,ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్స్,జిల్లా కేంద్రాల్లో భారీ ప్రదర్శనలకు పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా హైదరాబాద్ లోని మంత్రుల నివాసాల ముట్టడి కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ చేసింది. ఈ సందర్భంగా తమ సమస్యలు మంత్రులకు చెప్పేందుకు వెళ్తున్న విద్యార్థి నేతలను పోలీసులు అడ్డుకోని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తీవ్ర తోపులాట విద్యార్థులకు, పోలీసులకు మధ్య జరిగింది. ఈ తోపులాటలో విద్యార్థి నాయకులు తీవ్రంగా గాయపడ్డారు,పలువురు చొక్కాలను చింపి పోలీసులు విద్యార్థి నాయకులపై దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏర్పుల తరంగ్ మాట్లాడారు. రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి సుమారు 8,158 కోట్లు పెండింగ్ ఫీజులు బకాయిలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ఫీజులను విడుదల చేయకపోవడం వల్లన విద్యార్థులు సర్టిఫికేట్స్ యాజమాన్యాలు ఇవ్వడం లేదని ,దీనివల్ల పై చదువులకు వెళ్ళలేక పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో గత 9 నెలలుగా గురుకులాలు, కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలలు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయి. వాటిని విడుదల చేయడం లేదన్నారు. కెజిబివిలు, ఎస్సీ గురుకులాలలో యూనిఫామ్, టెక్ట్ బుక్స్ పూర్తిస్థాయిలో అందించలేదని పుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి గత 20నెలలుగా లేరని, విద్యార్థులు చనిపోయిన, సమస్యలు వచ్చిన కనీసం విద్యారంగాన్ని పట్టించుకోకునే నాథుడే లేడని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, యూనివర్శిటీల నిధులు బకాయిలు, పాఠశాల అభివృద్ధి కోసం మన ఊరు మనబడి బకాయిలు ఇలా సమస్తం బకాయిలు విద్యలో ఉన్నాయని తెలిపారు. తక్షణ చర్యలు తీసుకుని ప్రభుత్వం యాజామన్యాలు విద్యార్థులు దగ్గర నుండి ఫీజులను వసూళ్లు చేయకుండా నిర్ణయం తీసుకోవాలని, ప్రత్యేక జీ.వో. తీసుకుని రావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులపై పోలీసులు కర్కశంగా వ్యవరించి చొక్కాలను చింపివేశారు. అనంతరం బొల్లారం, కార్కనా, బోయినపల్లి, తిరుమల గిరి పోలీసు స్టేషన్లుకు అరెస్ట్ చేసి తరలించారు. అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య, అరెస్టులను ఖండించండి.

## ఫీజులు అడిగితే దాడులు చేస్తారా?

అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి. రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఎస్.ఎఫ్.ఐ. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు. రాష్ట్రంలో ఫీజుల బకాయిలు విడుదల చేయాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవరించి, దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రజాస్వామ్య వాదులు, మేథావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్.ఎఫ్.ఐ. నాయకులు అన్నారు. చొక్కాలను చించేశారు. రక్తం వచ్చేలాగా గాయాలు చేశారు. విద్యార్థులను రౌడిలాగా ఈడ్చుకుంటూ వెళ్ళి పోలీసు వ్యాన్లలో వేశారు. అక్రమంగా అరెస్టు చేశారు. కనీసం సమస్యలు చెప్పుకోకుండా పోలీసులు నిర్బంధం ప్రయోగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తున్నారు. ఈ చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం ఏక్కడుందని, విద్యార్థులు గోస వినేవారు లేరని దుయ్యబట్టారు. ఫీజులను విడుదల చేసి, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే భవిష్యత్ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**





కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కామారెడ్డిలో జరిగిన బిసి డిక్లరేషన్ హామీ మేరకు బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజ ర్వేషన్ కొరకు అసెంబ్లీలో పంచాయ తీరాజ్ చట్ట సవరణ జరిపించి,బిసిలకు న్యాయం జరిగేలా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌర స్తాలో పటాన్‌చెరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు, అమీన్‌పూర్ మున్సి పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల కోలాహలం మధ్యన క్షీరాభిషేకం చేశారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఆత్మ కమిటీ సభ్యుడు మన్నె రవీందర్,అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ సెక్రెటరీ రమేష్ యాదవ్, అమీన్‌పూర్ మండల అధ్యక్షుడు దొంతి అశోక్,ఆత్మ కమిటీ సభ్యుడు బిక్షపతి,శివాలయం కమిటీ సభ్యుడు దీపక్ గౌడ్, నాయకులు ప్రకాష్,శ్రీనివాస్ యాదవ్,ఈశ్వర్ రెడ్డి, కృష్ణయాదవ్,శ్రీనివాస్,శ్రీధర్, రామచంద్రారెడ్డి,గౌస్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగరవిష్ణువర్ధన్ రెడ్డి**

**మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి**

**ఆరుట్లలో ఘనంగా వైఎస్ వర్ధంతి కార్యక్రమం**

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



ప్రజా సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. తన పాలనాదక్షతతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేశారన్నారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు తలారీ కృష్ణ, ఎండి అశ్రఫ్,ఉడుతల లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డీజే లకు స్వస్తి చెప్పి. సాంప్రదాయంగా పండుగలు జరుపుకోవాలి

**ఈ.శివ కుమార్ ఎస్సై పెద్దమందడి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలో, గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో తమ పండగలు జరుపుకోనీ ఆదర్శంగా నిలవాలని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఈ.శివకుమార్ అన్నారు. మంగళవారం రోజు నేటి వాస్తవాలు జిల్లా ప్రతినిధితో.. ఎస్సై మాట్లాడుతూ..సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గారి ఆదేశాలకు అనుగుణంగా, పెద్దమందడి మండల పరిధిలో డీజేలను పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు. వినాయక పండుగ ఏర్పాట్లు ఎంత ఘనంగా జరుగుతాయో, గణేష్ నిమజ్జనం కూడా అంతకు రెండింతలుగా జరుగుతుందని, సంబంధిత మండప నిర్వాహకులు నిమజ్జనం వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డీజే వలన శబ్ద కాలుష్యం పెరిగి చిన్న పిల్లలు విద్యార్థులు, వృద్దులు, రోగులు, తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని, హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉందన్నారు. అలాగే డీజే సంస్కృతి యువ తలో తప్పుదారి పట్టించే పరి స్థితులను సృష్టిస్తుందని అందువల్ల డి జేల వినియోగాన్ని పూర్తిగా జిల్లాలో నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా డీజే లు పెడితే వాటిని సీజ్ చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, డీజె ల సంస్కృతికి స్వస్తి చెప్పి మన సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకుందాం అని, కోలాటం, బ్యాండ్ డబ్బులతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని డీజెలను విడనాడి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించాలని ఎస్సై పిలుపునిచ్చారు. ప్రజలకు శాంతిభద్రతను కల్పించడంలో పోలీస్ శాఖ 24 గంటలు పనిచేస్తుందని, నిమజ్జనం వరకు సహకరించాలని మండప నిర్వాహకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా తగిన ఏర్పాటు చేసుకోవాలని ఏదైనా అత్యవసరం అనిపిస్తే స్థానిక పోలీస్ వారికి లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 100 కాల్ చేసి సమస్య చెప్పాలని పెద్దమందడి ఎస్సై ఈ.శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అల్వాల గ్రామంలో అంగరంగ వైభోగంగా గణేష్ విసర్జన



**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో సోమవారం రాత్రి గణేష్ ఉత్సవాలు ముగిశాయి. బొడ్రాయి సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఆగస్టు 27న గణనాధుని ప్రతిష్టించి, ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేదిక శోభాయమానంగా మారింది. సోమవారం చివరి రోజు అంగరంగ వైభోగంగా గణేష్ నిమజ్జనం జరిపారు. భక్తుల నినాదాలతో ఊరంతా మారుమ్రోగగా, చిన్న పెద్దలు అందరూ పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల గుండెల్లో నిలిచిపోయిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

**చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ యాదవ్**



**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

ప్రజల గుండెల్లో నిలిచిపోయిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిఅని చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ యాదవ్అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యం లోడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండి ప్రజా సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ జలయజ్ఞం వంటి పథకాలు ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన వర్ధంతి సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పందుల భాస్కర్ మాజీ సర్పంచులుమిరియాల వెంకటేశ్వర్లు,జాల వెంకటేశ్వర్లు, పాలకూరి యాదయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,పాల్వాయి జితేందర్ రెడ్డి,కుంభం చెన్నారెడ్డి,మక్కెన అప్పారావు,బొల్లం మహేష్ మాధగోని రిషిగౌడ్ ,సాయి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి

## నటి కృతి సనన్ వెల్లడి



హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.

# పవన్ కళ్యాణ్ బర్త్‌డే స్పెషల్.. 'ఓజీ' నుంచి స్పెషల్ గ్లింప్స్ రిలీజ్




డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బర్త్‌డే సందర్భంగా ఆయన అభిమానులకు తీపికబురు అందింది. పవన్ నటిస్తున్న తాజా చిత్రం ఓజీ నుంచి బర్త్‌డే గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. "డియర్ ఓజీ.. నిన్ను కలవాలని.. నీతో మాట్లాడాలని.. నిన్ను చంపాలని ఎదురుచూస్తున్న నీ ఓమి".. అంటూ ఇమ్రాన్ హష్మి ఓజీ బర్త్‌డే విషెస్ చెప్పినట్లు గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమాకు రన్ రాజా రన్, సాహో చిత్రాలతో స్టార్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తున్నాడు. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# అనిరుధ్ చేతుల్లోకి ఖైదీ-2 సంగీతం




తమిళ హీరో కార్తీ, తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ . 2019లో విడుదలైన ఈ చిత్రం కార్తీ కెరీర్‌లో మంచి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడు రాబోతుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కూలీ సినిమా విడుదల తర్వాత ఖైదీ 2 ఉండబోతుందని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పటికే ప్రకటించాడు. దీంతో త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ సినిమా సంగీత దర్శకుడికి సంబంధించిన ఒక విషయం ప్రస్తుతం హాట్‌టాప్‌కిగా మారడంతో పాటు- అభిమానులలో అందోళనకి గురిచేస్తుంది. ఇంతకీ ఆ విషయం ఏమిటంటే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. తన తదుపరి సినిమాలన్నింటికీ అనిరుధ్ రవిచందర్‌తోనే కలిసి పనిచేస్తానని సంచలన ప్రకటన చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు మరొకరితో పనిచేయబోనని లోకేష్ తెలిపాడు. దీంతో లోకేష్ చేసిన వ్యాఖ్యలు 'ఖైదీ' అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 'ఖైదీ' మొదటి భాగం బ్లాక్ బస్టర్ హిట్ కావడానికి ముఖ్య కారణం సంగీత దర్శకుడు సామ్ సి.ఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్. పాటలు లేని ఈ చిత్రానికి సామ్ అందించిన బీజీఎం ప్రాణం పోసింది. ముఖ్యంగా కార్తీ బిర్యానీ తినే సీన్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అయితే సినిమాకే హైలైట్‌గా నిలిచింది. దీంతో 'ఖైదీ 2'లో కూడా సామ్ సి.ఎస్. మ్యాజిక్‌ను మరోసారి చూస్తామని అభిమానులు ఆశించారు. అయితే సడన్‌గా లోకేష్ మాత్రం నేను అనిరుధ్‌తో తప్ప ఇంకా ఎవరితో పని చేయనని చెప్పడం మూవీ లవర్స్‌ని అందోళన పరుస్తుంది. అనిరుధ్ గొప్ప సంగీత దర్శకుడే అయినప్పటికీ 'ఖైదీ' మొదటి భాగంలో సామ్ సి.ఎస్. సృష్టించిన బీజీఎం స్థాయిని ఆయన అందుకోగలరా అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు- 'ఖైదీ 2' చిత్రం మరింత ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని కూడా వార్తలు వస్తున్నాయి. లోకేష్ 'కూలీ' తర్వాత రజనీకాంత్, కమల్ హాసన్‌లతో ఒక భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించే పనిలో ఉన్నారని, అలాగే నటు-డిగా కూడా అరంగేట్రం చేయబోతున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 'ఖైదీ 2' ఎప్పుడు మొదలవుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# 'మట్టి కుస్తీ'కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్




తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది.

'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'లోక' సినిమా వివాదం..

## కర్ణాటక ప్రజలకు క్షమాపణలు తెలిపిన దుల్కర్ సల్మాన్




ఇటీవల థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న మలయాళ చిత్రం 'లోక చాప్టర్ 1 చంద్ర' . తెలుగులో ఈ సినిమాను 'కొత్త లోక' పేరుతో విడుదల చేశారు. కల్యాణి ప్రియదర్శన్, నస్లేన్ ప్రధాన పాత్రల్లో నటించగా.. డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించాడు. దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వ్యవహారించాడు. ఆగష్టు 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబడుతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక డైలాగ్ విషయంలో కన్నడ ప్రజలకు ఆగ్రహానికి గురయ్యారు.

# అనుష్క శర్మను ఉద్దేశించి మృణాల్ కామెంట్స్..

## మళ్లీ ట్రోల్ అవుతున్న నటి





బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ మళ్లీ ట్రోలింగ్‌కి గురవుతుంది. కొద్ది రోజుల క్రితం బిపాషా బసుపై చేసిన వ్యాఖ్యల కారణంగా మృణాల్ ట్రోలింగ్‌కు గురైన విషయం తెలిసిందే. దీంతో వ్యాఖ్యల పట్ల ఆమె క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ వివాదం సద్దుమణగకముందే అనుష్క శర్మను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల కారణంగా మరోసారి ట్రోలింగ్‌కు గురవుతున్నారు.

ఒక ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. సల్మాన్ ఖాన్ నటించిన బ్లాక్ బస్టర్ 'సుల్తాన్' సినిమా ఆఫర్ మొదటగా తనకు వచ్చిందని.. అయితే ఆ సమయంలో తాను సిద్ధంగా లేకపోవడంతో ఆ సినిమాను తిరస్కరించానని మృణాల్ వెల్లడించారు. అయితే సుల్తాన్ సినిమా సూపర్ హిట్ అవ్వడమే కాకుండా.. అందులో నటించిన నటికి స్టార్‌డమ్‌ను తెచ్చిపెట్టింది. కానీ ఆ సినిమాలో నటించిన నటి ప్రస్తుతం సినిమాలు చేయడం లేదని.. కానీ తాను మాత్రం వరుసగా సినిమాలు చేస్తూ ప్రస్తుతం బిజీగా ఉన్నానని మృణాల్ తెలిపారు. అయితే మృణాల్ ఎవరి పేరు చెప్పనప్పటికీ నెటిజన్లు ఆమె వ్యాఖ్యలు అనుష్క శర్మను ఉద్దేశించి అని భావిస్తున్నారు. ఎందుకంటే 'సుల్తాన్' సినిమాలో అనుష్క శర్మ హీరోయిన్‌గా నటించారు. ఆ సినిమా తర్వాత అనుష్క కొన్ని సంవత్సరాల పాటు సినిమాలకు విరామం తీసుకున్నారు. ఈ వ్యాఖ్యల పట్ల నెటిజన్లు మృణాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను తాము గొప్పగా చూపించుకోవడానికి వేరే నటిని కించపరచడం సరికాదని విమర్శిస్తున్నారు.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్



బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్టలు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది.

## పోరాట ఫలితమే బిల్డింగ్ వర్కర్స్‌కి నష్టపరిహారాల పెంపు

వనపర్తి అక్షిత ప్రతినిధి :



బిల్డింగ్ వర్కర్స్‌కు నష్టపరిహారాల పెంపు అనేది కార్మిక సంఘాల దీర్ఘకాల పోరాట ఫలితమేనని సిఐటియు ఆధ్వర్యంలోని బిల్డింగ్ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ తెలిపారు. మంగళవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, "ప్రమాద మరణానికి నష్టపరిహారం రూ.6.30 లక్షల నుండి రూ.10 లక్షల 30 వేలకు, సహజ మరణానికి రూ.1.30 లక్షల నుండి రూ.2 లక్షల 30 వేలకు పెంచుతూ జీవో నెంబర్ 12 విడుదల చేయడం ప్రభుత్వ పోరాట ఫలితం" అని అన్నారు. పెంచిన క్లెయిమ్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు అందించాలని, బీమా కంపెనీలకు అప్పగించవద్దని స్పష్టం చేశారు. అదేవిధంగా 60 ఏళ్లు పైబడిన బిల్డింగ్ కార్మికులకు నెలకు రూ.10,000 పెన్షన్ ఇవ్వాలని, లేబర్ కార్డు కలిగిన ప్రతి కార్మికునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే.వెంకటయ్య, పామిరెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి జి.బాబు, సహాయ కార్యదర్శి కావాలి ఆంజనేయులు, కోశాధికారి ఎం.శివకుమార్, ఉపాధ్యక్షులు పి.తిరుపతయ్య, మల్లయ్య, పానుగంటి ఆంజనేయులు, యాదయ్య, కే.శేఖర్, కావాలి గట్టయ్య, రాజు, నరసింహ, యాదగిరి, జగదీష్, మిద్దె గొల్ల యాదయ్య, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహానేతకు ఘన నివాళి

రాయపర్తి అక్షిత ప్రతినిధి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పేర్కవేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలన రామరాజ్యం తలపించిందని పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు డా వైఎస్ రాజశేఖరరెడ్డి అని సంక్షేమమే ప్రధాన ఎజెండా గా కార్యకర్తలే సైనికులుగా కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ అని సంక్షేమ పథకాల రారాజు అలుపెరుగని పథకాల నిర్మాత ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని ముచ్చటైన పంచెకట్టుతో నిలువెత్తు తెలుగుదనంతో ఎన్నటికీ మరుపురాని నాయకుడు అని ఆ మహానేత ప్రజల గుండెల్లో కొలువైనారని చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమని పరిపాలనలో ఆయనది ఒక నవశకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు వర్ధన్నపేట ఏఎంసి డైరెక్టర్ పుల్లూరు దామోదర్ గుప్తా, మండల మహిళా అధ్యక్షురాలు వుగ మునిత, సుతారి యాదగిరి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బండి కుమార్, గద్దం సుధాకర్ అబ్బోజు సేనాపతి యడ్లపెల్లి నరేందర్ రావు, బండి పెద్దకుమార్ దొనగని నారి, షాపురం సాయిలు, యూత్ అధ్యక్షుడు రజనీకాంత్ సుతారి భద్రయ్య ధర్మారపు యాకయ్య మేడి శీను సల్ల కొమురయ్య, సల్ల కుమార్, ఎండి రఫీ వేల్పుల యాకయ్య, మహిళా నాయకురాలు యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియాకూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి, అక్షిత న్యూస్ :



సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు హైదరాబాదులోని తాజ్ కృష్ణ హోటల్లో ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తూ, ప్రచారంలో భాగంగా హైదరాబాద్ వచ్చిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ లను ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఈ నెల తొమ్మిదో తేదీన జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా గెలవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తో అన్నారు. ఆల్ ది బెస్ట్ చెప్పారు..

## ఈఎస్ఐ డిస్పెన్సరీలో రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి...

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు**




పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.

ఇస్నాపూర్ డిస్పెన్సరీలో రెగ్యులర్ డాక్టరు లేకపోవడం వల్ల కార్మికులకు డిస్పెన్సరీ అందుబాటులో లేకుండా పోయిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు. కార్మికులకు సరైన వైద్య సేవలు అందడం లేదంటూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఈఎస్ఐ ఇస్నాపూర్ డిస్పెన్సరీ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ రెగ్యులర్ డాక్టర్ ను నియమించడంతో పాటు, మందుల కొరతను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇస్నాపూర్ ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో దాదాపు 3 వేల మంది కార్మికులు ఉన్నారని, రోజుకు 200 నుంచి 300 మంది ఔట్ పేషెంట్లు వస్తారన్నారు. అయితే, రెండు నెలల క్రితం ఇక్కడ ఉన్న రెగ్యులర్ డాక్టర్ లాంగ్ లీవ్‌లో వెళ్లడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం పటాన్‌చెరు నుంచి డిప్యుటేషన్‌పై వస్తున్న డాక్టర్ సరైన సమయానికి అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో పాటు, బిపి, షుగర్ వంటి సాధారణ మందులు కూడా డిస్పెన్సరీలో లేవని తెలిపారు. మందుల కోసం బయట ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం పని చేయాల్సిన ఈఎస్ఐ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈఎస్ఐ అనేది కార్మికుల కష్టార్జితం ద్వారా నడుస్తుందని, కార్మికుల జీతం నుంచి 0.75 శాతం మరియు కంపెనీ యాజమాన్యం నుంచి 3.25 శాతం మొత్తం 4 శాతం ఈఎస్ఐకి జమ అవుతున్నాయని పేర్కొన్నారు. లక్షలాది రూపాయల నిధులు ఉన్నప్పటికీ సరైన వైద్య సేవలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రెగ్యులర్ డాక్టర్లు నియమించి మందుల కొరతను తీర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ నిరసనలో సిఐటియ జిల్లా కమిటీ సభ్యులు, అతిమెలి మానిక్, పాండురంగా రెడ్డి, శాంత కుమార్, రాజు, పోచయ్య, సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే రైతులకు మెరుగైన సేవలు

**మంత్రి ఉత్తమ్**

కోదాడ అక్షిత ప్రతినిధి



నీటిపారుదల శాఖ అధికారులకు మౌళిక సదుపాయాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో 54. 03 కోట్ల రూపాయలతో రాజీవ్ నగర్ రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు, 5.10 కోట్ల రూపాయలతో నిర్మించే నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ డివిజన్ 4 సమీకృత కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో 2.29 లక్షల ఎకరాలకు సాగునీరును పర్యవేక్షించే అధికారుల కు కార్యాలయం నాలుగు అంతస్తులతో పన్నెండు వేల చదరపు అడుగుల్లో నిర్మించడం జరుగుతుందని, వచ్చే జూన్ నాటికి. నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతినగర్ లో ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం జరిగిందని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పంప్ హౌస్, పైపులు, భవనం శిథిలావస్థకు చేరాయని, అదే విధంగా గత ఆగస్టు 31, సెప్టెంబర్ 2 న పాలేరు వాగు నుండి వచ్చిన భారీ వరదలకు పూర్తిగా మునిగిపోయి సామాగ్రి పనిచేయకుండా పోయాయని, అందువల్ల భవిష్యత్తులో భారీ వరదలు వచ్చిన తట్టుకునేలా రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను 54. 03 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, దీని ద్వారా అనంతగిరి మండలంలో గొండ్రియాల గ్రామంలో 609 ఎకరాలు, కొత్తగూడెంలో 190 ఎకరాలు, బొజ్జ గూడతండాలో 496 ఎకరాలు ,శాంతినగర్ లో 585 ఎకరాలు, లకారంలో 231 ఎకరాలు, తిరువన్నారంలో 803 ఎకరాలు మొగలాయి కోటలో 306 ఎకరాలు మొత్తం అనంతగిరి మండలంలో (3219 ఎకరాలు )అలాగే కోదాడ మండలంలోని (1781 ఎకరాలు ) చిమ్మిర్యాల గ్రామంలో 750 ఎకరాలు, తమ్మరబండపాలెం 550 ఎకరాలు, నల్లబండగూడెం లో 481 ఎకరాలు , మొత్తం దీని ద్వారా 2138 రైతు కుటుంబాలకి చెందిన 5000 ఎకరాలకు సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. కోదాడ నియోజక వర్గంలో మోతే మండలంలో సాగునీరు అందించేందుకు త్వరలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి 45000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని దానికి ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ అధికారి సి.ఈ రమేష్ బాబు ని ఆదేశించారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి ఖరీఫ్, రబీ ఏ సీజన్ అయినా నేటి వరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా కళకళలాడటం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే నరసింహ





కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు, టిపిసిసి డెలిగేటు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం పర్యటనపై బిజెపి బహిరంగ లేఖ అభివృద్ధి శూన్యం కాంగ్రెస్ పాలనలో బహిరంగ చర్చకు సవాల్.

భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు పర్యటనకు వస్తున్న వేళ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం అని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు సోమవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసురుతూ "మా ఆరోపణలకు సమాధానం చెప్పగలరా?" అని ముఖ్యమంత్రిని నిలదీశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మా ప్రాంతం నుండి నీళ్లు పోవడం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కొత్తగూడెం%-%తల్లాడ జాతీయ రహదారి అనుమతి వచ్చి దశాబ్దాలు గడిచినా అభివృద్ధి జరగకపోవడం మంత్రుల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. పాల్వంచలో విద్యుత్ ప్లాంట్‌ను అభివృద్ధి చేయకపోవడం అసమర్థతకు నిదర్శనమని ఆరోపించారు. అపార ఖనిజ సంపద, నీటి వనరులు ఉన్నా భారీ పరిశ్రమలను నెలకొల్పకపోవడం గిరిజన యువతకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.

కొత్తగూడెం పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయిందని, అసంపూర్తిగా వదిలేయడం ప్రజాధనాన్ని కాపాడలేకపోవడమేనని బిజెపి ఆరోపించింది. కొత్తగూడెం బస్టాండ్, పాల్వంచ బస్టాండ్ పరిస్థితి దారుణంగా ఉండి, దుర్వాసనతో అంటువ్యాధులు రావడం కూడా అభివృద్ధి లోపానికే నిదర్శనమని వ్యాఖ్యానించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి జిల్లా అయినా ప్రజలకు భూమి పట్టాలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, భద్రాచలానికి కరకట్ట నిర్మిస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. గోదావరి జలాలు స్థానికులకు అందకపోవడం, ఇసుక అక్రమ రవాణా జరుగుతుండటంతో స్థానికులకు ఇసుక దొరకకపోవడం కాంగ్రెస్ వైఫల్యమేనని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. కొత్తగూడెం ఔటర్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం 400 కోట్లు మంజూరు చేసినా రాష్ట్ర నిర్లక్ష్యం వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయిందని ఆరోపించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఇక్కడ ఉన్నా కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు లేవని, చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో నిజమైన ఎమ్మెల్యే ఉన్నారా లేదా అన్న సందేహం ప్రజల్లో నెలకొంటోందని, ఒక "షాడో ఎమ్మెల్యే" పరిపాలన చేస్తున్నారని బిజెపి నేతలు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం ఇంకా వెనుకబాటుతనంలోనే ఉందని, ఎన్ని రోజులు ప్రజలు ఈ పరిస్థితిని భరించాలనేది ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన ప్రశ్న అని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గొడుగు శ్రీధర్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు వెంకన్న యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంపుల మహేష్, కృష్ణారెడ్డి మరియు ఇతర నేతలు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్‌లో పందుల హల్ చల్



**తమకు తెలిసిన దృష్టి సారించని బల్దియా సిబ్బంది**

వరంగల్,అక్షిత బ్యూరో:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత కొన్ని సంవత్సరాలుగా కనిపించని పందుల గుంపు గత నెల రోజుల నుంచి మళ్లీ ప్రత్యక్షమయ్యాయి. 10 ఏళ్ల కింది వరకు గ్రామాల్లో నగరాల్లో మునిసిపాలిటీల్లో తడి చెత్త పొడి చెత్త వేరు వేరు డబ్బాలలో వేసి మున్సిపాలిటీ చెత్త బండ్లలో వేసే పద్ధతి లేకుండేది, అలాగే చెట్లు ముండ్ల పొదలు ఉండి బహిరంగ మలమూత్ర విసర్జన చేసే పద్ధతులు అక్కడక్కడ ఉండేది.

ప్రస్తుత పరిస్థితుల్లో బహిరంగ మలమూత్ర విసర్జన గాని చెత్తను రోడ్లమీద పడవేయడం గాని లేనటువంటి పరిస్థితి. అప్పుడు ఉండే పరిస్థితుల్లో అప్పటి దానికి అనుగుణంగా పందులు ఉండటం వలన వ్యర్థపదార్థాలన్నీ అవి భుజించేందుకు అవకాశం ఉండి వాటికి ఆహారం దొరికేది ఇండ్ల ముందు మైదాన ప్రాంతాల్లో గాని చెత్త వ్యర్థాలు వాటికి ఆహారంగా ఉండి మనుషులకు కొంత ఊరట గలిగేది, కానీ ప్రస్తుతం నగరాలు స్వచ్ఛభారత్ పేరిట పోటీపడి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మునిసిపల్ బండ్లలో వేయడం చెత్త పన్నులు వసూలు చేయడం. అలాగే బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలించి ప్రతి ఇంటిలో లెట్రిన్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించి గ్రామాల్లో సైతం ఇటువంటి పద్ధతి తీసుకురావడం జరిగింది. అయితే గత పది సంవత్సరాల నుంచి జరుగుతున్న కార్యక్రమంలో మారుతున్న పద్ధతులకు అనుగుణంగా జనం అలవాటైన సందర్భంలో నగరాల్లో విలీన గ్రామాల్లో గ్రేటర్ పరిసరాల్లో కూడా మళ్లీ పందులు ప్రవేశించి ఎక్కడ ఖాళీ స్థలము పడితే అక్కడ తోడుతున్నాయి. ఏదైనా తినే ఆహారం దొరుకుతుందని ఆశపడుతున్నాయి. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆహారమేది దొరకక మనుషుల మీదికి ఎగబడే పరిస్థితిలు వస్తాయి. కాబట్టి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేశాయిపేట కాశిబుగ్గ ఎల్బీనగర్ క్రిస్టియన్ కాలనీ వేణుమాముల బాలాజీ నగర్ సుందరయ్య నగర్ లలో ఉన్నటువంటి ఈ పందుల సమూహాన్ని పందుల పెంపకం దారులతో నగరపాలక సంస్థ అధికారులు చర్చించి జనావాసాలకు దూరంగా వాటిని పంపించే ప్రయత్నాలు చేయగలరు లేకపోతే ఆవాస ప్రాంతాల ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిల్లా శివాని రేడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ



రాయపర్తి అక్షిత ప్రతినిధి

రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల ఆశా వర్కర్లకు ఆస్పత్రి సిబ్బందికి బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి, బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి 60 హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల సురేందర్ రావు ఎండి నహీం డాక్టర్ జునీధ్ ఖాన్ ఆస్పత్రి సిబ్బంది కమల స్వర్ణకుమారి శోభ భాగ్యలక్ష్మి రవీందర్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేత వైయస్సార్‌కు ఘన నివాళి

**టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్**



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :

ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తుర్కా యంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ హాజరై, మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు ,పేదల సంక్షేమం పట్ల రాజశేఖర్ రెడ్డి అందించిన ప్రోత్సాహం, ఆరోగ్యశ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయేలా చేస్తాయన్నారు. మనమంతా రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం వైఎస్సార్ కు ప్రత్యేక నివాళిగా భావించాలని, చరిత్రలో కొన్ని పేజీలు చాలామందికి ఉంటాయి కానీ చరిత్ర ఫలితం గర్వపడేంత గొప్ప కథలు వైఎస్సార్ లాంటి కొందరికే ఉంటాయి. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా జన హృదయాలను మించిన మహానేత ఎవరైనా ఉన్నారంటే అది ఒక వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని రైతు సంక్షేమానికి మార్గదర్శకం జలయజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కురుమ మంగమ్మ, ఎరుకల రవి వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొనడం జరిగింది.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
బుధవారం, సెప్టెంబర్ 03, 2025
www.aakshitha.com


# అవసరం మేరకు సరఫరా చేయాలి

**యూరియా రేక్ ను పరిశీలించిన కలెక్టర్**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన యూరియాను అన్ని మండలాలకు అవసరం బట్టి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జడ్చర్ల శాసన సభ్యులు జె.అనిరుధ్ రెడ్డితో కలిసి జడ్చర్ల





రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్ కు వచ్చిన యూరియా రేక్ ను పరిశీలించారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట జిల్లాలకు కలిపి 1500 మెట్రిక్ టన్నులు యూరియా రేక్ వచ్చిందని తెలిపారు. ఇందులో మహబూబ్ నగర్ కు 550 మెట్రిక్ టన్నులు, నాగర్ కర్నూల్ కు 650 మెట్రిక్ టన్నులు, నారాయణ పేటకు 300 మెట్రిక్ టన్నుల యూరియా జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్ కు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మహబూబ్ నగర్ కు వచ్చిన 550 మెట్రిక్ టన్నుల యూరియాను అన్ని మండలాలకు అవసరం బట్టి సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, మండల వ్యవసాయ అధికారి గోపినాథ్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ మోటివేషన్ స్పీకర్‌గా చిప్పలపల్లి కుమారస్వామి

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని డి. రేపాక గ్రామానికి చెందిన కుమారస్వామి ఉత్తమ మోటివేషన్ స్పీకర్, ట్రైనర్ గా సర్టిఫికెట్ పొం దారు. కుమారస్వామి 50రోజులు ఆన్లైన్ ట్రైనింగ్ అనంతరం శని, ఆదివారాల్లో, హైదరాబాద్ లో జరిగిన ఆఫ్ లైన్ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, అయినటువంటి గంప నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించ బడిన నైపుణ్యఅభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్స్, మెంటర్స్ పర్యవేక్షణలో పలు స్పీచ్ లు, యాక్టివిటీస్, అసైన్మెంట్లు, ఉత్తమ స్పీచ్ లో ముందం జ లో నిలిచినందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఛైర్మెన్ గంప నాగేశ్వరరావు, హైదరాబాద్ లయన్స్ క్లబ్ చైర్మన్ మనోహర్ రెడ్డి చేతులమీదుగా చిప్పలపల్లి కుమారస్వామి ఉత్తమ ప్రదర్శన మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ సర్టిఫికెట్ అందుకున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డ మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్సార్.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డిలు అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్ర ౖమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్, గడ్డం మల్లేష్ యాదవ్, బాణాల నాగరాజు, పాతకోట్ల నాగేశ్వం ౖరావు, పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలి

**మాజీ సర్పంచ్ లు సుధాకర్, నాగుల్ మీరా**



**నాగారం అక్షిత న్యూస్ :-**



రాష్ట్రంలో మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ సర్పంచ్ లు కుంటపెల్లి సుధాకర్, షేక్ నాగుల్ మీరా. మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు పూర్తిచేసి, ప్రభుత్వానికి బిల్లులు సమర్పించిన నేటికీ బిల్లుల చెల్లింపులు పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి, వ్యక్తిగతంగా ఖర్చులు పెట్టి పనులు చేసిన పరిస్థితుల్లో తమ బిల్లులు విడుదల చేయకుండా కొత్తగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అన్యాయం అవుతుందని వారు ప్రభుత్వానికి తెలిపారు. ముందుగా పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి మాజీ సర్పంచ్ లకు ఆర్థిక న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బిల్లులు క్లియర్ చేసిన తర్వాతే కొత్త స్థానిక ఎన్నికల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం తప్పదని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థు కు షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్‌లను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో గ్రామస్తులు, స్థానిక నాయకుల వినతి మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 320 మంది విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్ స్పోర్ట్స్ టీ షర్ట్స్ లనుఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, చిన్నల రాజబాబు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు ఐత కుమార్, సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని మధు, జాటోత్ అనిల్, గారే నరేష్, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, రమాకాంత్, గుండె రాకేష్, స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి పార్టీ ముఖ్య నాయకులు చిప్ప శ్రీనివాస్, పాలేపు శ్రీనివాస్ యూత్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రంపల్లి అమరవీరులకు నివాళులు

**విమోచన దినోత్సవ సభలో బీజేపీ నేతల ప్రసంగం**

**ఇబ్రహీ పట్నం అక్షిత ప్రతినిధి :**



సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా నల్గొండ జిల్లా గుండ్రంపల్లి గ్రామంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన 300 మందికి పైగా అమరవీరులకు మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచ oదర్ రావు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ నర్సయ్య గౌడ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, యువత వీరోచిత పోరాటం చేసింది. కాసిం రీజ్వీ రజాకార్ సైన్యం గుండ్రంపల్లి, వీరభైరానపల్లి, పర్కల, గౌరాట వంటి గ్రామాలపై దాడి చేసి వందలాది అమాయకులను ఊచకోత కోసింది. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద మరణకాండలలో గుండ్రంపల్లి ఒకటిగా నిలిచింది" అని తెలిపారు. వీరభైరానపల్లి ఘటనలో 200 మంది, గుండ్రంపల్లిలో 350 మందికి పైగా, పర్కలలో 22 మంది (150 మంది గాయాలు), గౌరాట గ్రామంలో 200 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన



గుర్తు చేశారు. అలాగే రజాకార్ల నేత ఖాసీం రీజ్వీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక విమానంలో పాకిస్తాన్‌కు పంపడం చరిత్రలో మరక అని వ్యాఖ్యానించారు. సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జోక్యంతో తెలంగాణ విముక్తి సాధ్యమైంది. అదే రోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం కూడా ఉండటం యాదృచ్ఛికం అని అన్నారు. నల్గొండ జిల్లా రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రబిందువుగా నిలిచిందని గుర్తు చేస్తూ, ఈ ప్రాంతంలోని పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా గుండ్రంపల్లిలో జాతీయ స్థాయిలో అమర వీరుల స్ఫూర్తి చిహ్నం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలాగే సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరపాలి అని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత అమర వీరులు ప్రాణత్యాగం చేసిన ఈ నాలుగు ప్రాంతాల్లో అధికారికంగా స్మారక స్థూపాలు నిర్మించి, రాష్ట్ర స్థాయిలో విమోచన దినోత్సవాన్ని జరిపే కట్టుబాటు ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## వినాయక మండపాలను సందర్శించి విరాళం ఇచ్చిన పరుపాటి శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలం లోని పలు గ్రామాల యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు కొత్తూరు గ్రామంలో 10 గణపతి మండపాలు పెరికేడ్ గ్రామంలో 1 గణపతి మండపం సన్నూర్ గ్రామంలో 10 గణపతి మండపాలు బాలు నాయక్ తండా గ్రామంలో 8 గణపతి మండపాలు జయరాం తండా గ్రామంలో 6 వినాయక మండపాలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



సందర్శించి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి ఒక్కో వినాయక మండపానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016 రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు గబ్బేట యాకయ్య, ఐత కుమార్, సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని మధు, గారే నరేష్, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, రమాకాంత్, గుండె రాకేష్, స్థానిక నాయకులు అయిన ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరేశ్వరుడి వర్ణంలో శ్రీ సిద్ధి వినాయక స్వామి...

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి .**



పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారంలో శ్రీ సిద్ధి గణపతి వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏడవ రోజు శాకాంబరేశ్వరుడి వర్ణం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ సిద్ధి గణపతిని దర్శించుకుని, స్వామివారి దీవెనలు పొందారు. భక్తులు 108 ప్రదక్షిణలు చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు జగదీష్ స్వామి, అజయ్ శర్మ, సంతోష్ పంతులు ప్రత్యేక అలంకరణలతో స్వామివారికి పంచామృత అభిషేకం, మహాలక్ష్మి హోమం, మహా నైవేద్యం, మంగళహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎన్.లావణ్య మాట్లాడుతూ...వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 7వ రోజు గణేష్ గడ్డ దేవాలయంలో ప్రత్యేక అలంకరణ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తుండడంతో అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఈశ్వర్, సోమేశ్వర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నేత ఆదేశాలను శిరసా వహిస్తాం..

**మిద్దెల మల్లారెడ్డి**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



కల్వకుంట్ల కవిత ని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం హర్షించదగిన విషయం

పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన పని చేసిన వారికి ఇదే గతి తప్పదు అని శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం రోజు మా పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన కన్న బిడ్డ అయినా గాని పార్టీకి వ్యతిరేకంగా ఉంటే సస్పెండ్ చేయడం జరిగింది. ఇది చాలా మంచి పరిణామమని మేము భావిస్తున్నాము అయితే పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి వారి మాటలు ప్రజల పైన ప్రభావం చూపుతాయి కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయి కావున కవిత ఈ మధ్యలో మాట్లాడిన తీరు బాగాలేదని పార్టీ వర్గాలు ఆలోచించి ఈరోజు పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది ఇట్టి విషయాన్ని శేర్లింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ శ్రేణులు స్వాగతిస్తున్నాయి అని కావున ముందు ముందు ఎవరైనా పార్టీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నేత శశిధర్ రెడ్డి...

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బీరంగూడ కమాన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...పేద ప్రజలకు ఎంతగానో మేలు చేసిన మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు ఎంతగానో అండగా నిలిచారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి, సంక్షేమంతో తనదైన ముద్రను వేసిన వ్యక్తి వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఆత్మ కమిటీ సభ్యుడు మన్నె రవీందర్, అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ సెక్రెటరీ రమేష్ యాదవ్, అమీన్‌పూర్ మండల అధ్యక్షుడు దొంతి అశోక్, ఆత్మ కమిటీ సభ్యుడు బిక్షపతి, శివాలయం కమిటీ సభ్యుడు దీపక్ గౌడ్, నాయకులు ప్రకాష్, శ్రీనివాస్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, కృష్ణయాదవ్, శ్రీనివాస్, శ్రీధర్, రామచంద్రారెడ్డి, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తిరుమలగిరి పట్టణ మండల కేంద్రంలో తేది. 01.09.2025 సోమవారం రోజున మధ్యహనం సమయంలో నాగారం మండలంలోని మాచిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వద్దే క్రిష్ణ తండ్రి సోమయ్య, వయస్సు 25 సంవత్సరాలు, కులం మాదిగ, వృత్తి వ్యవసాయం అను అతను తన పొలానికి యూరియ బస్తాల గురించి అని తిరమలగిరికి వచ్చి, తిరిగి సాయంత్రం సమయంలో తిరుమలగిరి సెంటల్ నుండి ఒక్కడే నడుచుకుంటూ తన గ్రామానికి వెళ్లడానికి అని రాత్రి అందాజ 10.30 గంటల వరకు తిరుమలగిరి శివారులో సూర్యపేట్ రోడ్డుపై ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గరకు వెళ్ళేసరికి, అదే సమయంలో రోడ్డుపై నుండి వెల్లుచున్న గుర్తుతెలియని వాహనం అతనికి గుద్దిపోవడంతో, అతని తలకు తీవ్రమైన రక్త గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు, ఇట్టి విషయం తన కుటుంబ సభ్యులకి తెలువాదంతో , అతని తల్లి వద్దే అంజమ్మ తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నాము అని తెలిపారు.

## కాంగ్రెస్ నిరాధార ఆరోపణలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ర్యాలీ.



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తూ విచారణ పేరుతో సీబీఐకి అప్పగించి కొత్త కుట్రలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా చేసి, కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి ఏర్పాట్లు చేపట్టాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని వల్లభ రావు చెరువులో నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. ఈనెల 5 న గణేష్ నిమజ్జనం జరగనున్న దృష్ట్యా వల్లభ రావు చెరువుతో





పాటు, హాలియా సమీపంలోని 14 వ మైలురాయి వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ల ఏర్పాటు,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్,తాగు నీరు, బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్,ఆర్ డి ఓ వైఅశోక్ రెడ్డి,డిఎస్ పి శివరాం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,తదితరులు ఉన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు అధికారులు..

మేడ్చల్, అక్షిత బ్యూరో:



దుండిగల్ పురపాలక పరిధి లో మంగళవారం దుండిగల్ పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ దుండిగల్ పోలీస్ స్టేషన్ సీఐ సతీష్ హైడ్రా అధికారి కలిసి దుండిగల్ పెద్ద చెరువు గాగిల్లాపూర్ కోతినారు చెరువు కిసాన్ చెరువు మల్లంపేట్ కత్వ చెరువు దొమ్మర పోచంపల్లి కుడి కుంట చెరువు బౌరంపేట్ పెద్ద చెరువు ఏర్పాట్లపై పరిశీలన చేశారు.ఇంజనీరింగ్ సెక్షన్ సురేందర్ నాయక్ మున్సిపల్ బిల్ కలెక్టర్ వార్డు ఆఫీసర్లు జవాన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## వినాయకుని ఆకృతిలో విద్యార్థులు

ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :



వినాయకుని నవరాత్రిలు వస్తే చాలు పిల్లల్లో, పెద్దల్లో ఎక్కడలేని ఆనందం... భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందుతారు. నవరాత్రులు ముగిసి నిమజ్జనం కు గణేషులు తరలివెడుతుంటే చిన్నపిల్లలు వెక్కి వెక్కి ఏడుస్తుంటారు. అటు పిల్లలకు ఇటు పెద్దలకు ఆధ్యాత్మిక భావనను రగిలించే గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకృతిలో కూర్చొని తమ విన్యాసాల ద్వారా ఆ గణనాథునికి తమ అనురాగాన్ని చాటుకున్నారు. ప్రతి సందర్భాన్ని వైవిధ్యంగా తమ విన్యాసాలను అందించే మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ విద్యార్థులను కరస్పాండెంట్ కే రామలక్ష్మి అభినందించారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ లు, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి లు పాల్గొన్నారు.బాల్కొండలోని మిత్ర యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రులను పురస్కరించుకుని మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ కరస్పాండెంట్ కె రామలక్ష్మి - సుబ్బారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గణేష్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

చేర్యాల అక్షిత ప్రతినిధి:




గణేష్ నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని చేర్యాల సర్కిల్ సిఐ ఎల్ శ్రీను గణేష్ మండప నిర్వాహకులకు సూచించారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం చేర్యాల మండల పరిధిలో చేర్యాల సర్కిల్ సిఐ ఎల్. శ్రీను , ఎస్ఐ వి.నవీన్ లు ఆకునూరు గ్రామం సందర్శించి గ్రామంలోని గణేష్ మండప నిర్వాహకులతో, గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సిఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛన్య సంఘటన జరగకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలియజేస్తూ, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించినారు.

## చదువు, క్రీడలలో రాణిస్తేనే ఉన్నతస్థాయికి ఎదుగుతారు

**ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన అమర్.**

**ఆటలు సృజనాత్మకతకు ఆనవాళ్లు.**

**మండల విద్యాశాఖ అధికారి సతనారాయణ రెడ్డి.**




దుబ్బాక అక్షిత ప్రతినిధి:

చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిస్తేనే జీవితంలో రాణిస్తారని క్రీడాకారులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసే ఆనవాళ్లే ఆటలు అని సోషల్ రిఫార్మేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి 69 వ ఎస్ జి ఎఫ్ గేమ్స్ నిర్వహించారు. క్రీడలలో గెలుపొందిన విజేతలకు ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు సృజనాత్మక శక్తిని వెలికి తీస్తాయన్నారు. క్రీడలలో గెలుపొందిన వారి పేరు ప్రతిష్టలను నిలుపుతాయని తెలిపారు. ఆటల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంచుకొని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆశించారు. గెలిచినవారు పొంగిపోకుండా, ఓడిపోయిన వారి కృంగిపోకుండా గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు క్రీడలలో గెలుపు ఓటములు సహజమన్నారు. అలాగే జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలలో రాణించి మండలం పేరు నిలబెట్టారన్నారు.అనంతరం మండల స్థాయి అండర్ -17 విభాగంలో బాలురు వాలీబాల్ ప్రథమ స్థానం రాయపోల్, ద్వితీయ స్థానం రాంసాగర్, బాలికలు ప్రథమ స్థానం బేగంపేట, ద్వితీయ స్థానం రాంసాగర్, కబడ్డీ క్రీడలలో బాలురు ప్రథమ స్థానం రామారం, ద్వితీయ స్థానం రాయపోల్. బాలికలు ప్రథమ స్థానం రామారం, ద్వితీయ స్థానం కేజీబీవీ. ఖో -ఖో బాలురు క్రీడలలో ప్రథమ స్థానం బేగంపేట, ద్వితీయ స్థానం రాయపోల్. బాలికలు ప్రథమ స్థానం రాయపోల్, ద్వితీయ స్థానం బేగంపేట పాఠశాలలు గెలుపొందాయి. అలాగే అండర్- 14 విభాగంలో వాలీబాల్ బాలురు ప్రథమ స్థానం రాంసాగర్, ద్వితీయ స్థానం రామారం. బాలికలు ప్రథమ స్థానం రాయపోల్, ద్వితీయ స్థానం రాంసాగర్. ఖో- ఖో క్రీడలలో బాలురు ప్రథమ స్థానం రాయపోల్, ద్వితీయ స్థానం బేగంపేట. బాలికలు ప్రథమ స్థానం రాయపోల్, ద్వితీయ స్థానం బేగంపేట. కబడ్డీ క్రీడలలో బాలురు ప్రథమ స్థానం రాయపోల్, ద్వితీయ స్థానం రామారం. బాలికలు ప్రథమ స్థానం బేగంపేట, ద్వితీయ స్థానం వడ్డేపల్లి పాఠశాలల జట్లు విజేతలుగా నిలిచాయి.ఈ క్రీడలలో గెలుపొందిన బాల బాలిక జట్లకు ఎస్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఎస్ జి ఎఫ్ గేమ్స్ మండల కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పావని, అనీఫ్, రవి ,మమత ఉపాధ్యాయులు నాగరాజు, నరసింగరావు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికలో ప్రజ్ఞాశీలి... సంజీవరెడ్డి







**లక్ష్య సాధనకు విశిష్ట కృషి**

**శేష జీవితం... ప్రజా సేవకు అంకితం**

**పంచాయతీ రాజ్**

**ఇంజనీర్ ఇన్ చీఫ్ అశోక్**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

విధి నిర్వహణలో మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని పంచాయతీ రాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.సంజీవ రెడ్డి అంకిత భావంతో విశిష్ట సేవలందించినట్లు పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అశోక్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన సంజీవరెడ్డి పదవీ విరమణ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్జ్ఞన సంపదను సొంతం చేసుకుని విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసి వృత్తికే వన్నె తెచ్చారన్నారు .చెప్పదలచుకున్న విషయాన్ని కచ్చితంగా నిక్కచ్చిగా చెప్పే స్వభావం కల్గిన వాడన్నారు. సహచర ఉద్యోగులతో కలివిడిగా ఉంటూనే వృత్తిలో మెలుకువలు, సాంకేతికత తదితర అంశాలపై వర్క్ షాప్స్ నిర్వహించి ఎప్పటి కప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ వృత్తి నైపుణ్యతలో తగిన తోడ్పాటును అందించారన్నారు. సంఘంలో, సమాజంలో అట్టడుగున్న వారికి తమ వంతు చేయూత నందించేందుకు లయన్స్ క్లబ్ లో సేవలదించారని ఆయన చెప్పారు. స్వంత ఊరిలోనూ రహదారులు, విద్యా, వైద్య సేవలందించి తమ మార్క్ ను చేసుకున్నట్లు సంజీవరెడ్డి సన్నిహితులు వెల్లడించారు. కన్న ఊరిపై మమకారంతో ఎంతో మందికి ఆసరాగా నిలిచారని కొనియాడారు. సన్నిహితులు, స్నేహితులకు అవసరమైన మేరకు సహాయం అందించి తమ ఉదరతను చేసుకున్నట్లు తెలిపారు. శేష జీవితం ప్రజాసేవకు అంకిత మవ్వాలని పలువురు ఆకాంక్షించారు. సంజీవ రెడ్డి దంపతులకు శాలువాలు, పూల బొకేలు, పూల మొక్కలతో సత్కరించారు. మిషన్ భగీరథ వరంగల్ డివిజన్ విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్నెకంటి బ్రహ్మంబాబు సంజీవరెడ్డి దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ అబ్బూ శ్రీనివాస్, రిటైర్డ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి తనయ డా. శృతి, ఏఈ అనిత, పలువురు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల వలయంలో కొంపల్లి పురపాలక..

**కొంపల్లి పురపాలక పరిసరాలు లో సమస్యలను పరిష్కరించండి..**

**పెద్ద బుద్ధుల సతీష్ సాగర్ కొంపల్లి పట్టణ అధ్యక్షులు బీజేపీ..**

మేడ్చల్, అక్షిత బ్యూరో:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి పురపాలక పరిది లో తాండవిస్తున్న అనేక సమస్యలను తెలుపుతూ, బీజేపీ జిల్లా ఉపాధ్యకులు రాజిరెడ్డి సమక్షంలో, కొంపల్లి బీజేపీ అధ్యక్షుడు పెద్దబద్ధుల సతీష్ సాగర్ కొంపల్లి కమిషనర్ కృష్ణ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఇటీవలే కురిసిన వర్షాల కారణంగా గుంటల్లో, రోడ్డులపైన మురుగు నీరు నిలువుండటం మరియు నివాస సముదాయాల మధ్యలో పిచ్చిమొక్కలు, చెత్త చెదారం పెరిగిపోవడంతో దోమలు పెరిగి, స్థానిక ప్రజలు అనేక సీజనల్ రోగాల బారినపడటమే కాకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంది. అంతే కాకుండా కొంపల్లి మున్సిపాలిటీలో శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, మున్సిపాలిటీ పరిధిలోని అనేక కాలనీలలో ఇప్పటికీ వీధిదీపాలు లేకపోవడం, గుంతలమమయిన రోడ్డు, డ్రైనేజీ సమస్యలు, కుక్కల బెడద ఇలాంటి చాలా రకాల సమస్యలతో కొంపల్లి పట్టణ వాసులు



అనునిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యలకు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బూర్గుబావి అశోక్, అసెంబ్లీ కోకన్వినర్ శివాజీ రాజు, కొంపల్లి పట్టణ కోశాధికారి ఉప్పరి మహేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు...

## అడ్డగూడూరు మండల ఓటర్ లిస్ట్ జాబితా విడుదల



అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:

అడ్డగూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఓటర్ లిస్ట్ మరియు ఫైనల్ పోలింగ్ స్టేషన్స్ జాబితాలను అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో వైద్యం మంత్రి దామోదర రాజనర్సింహ



వరంగల్,అక్షిత బ్యూరో:

మహబూబాబాద్ పట్టణంలోని మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం కోసం వైద్య విద్య ద్వారా ప్రజలకు మరింత సేవ అందించే ప్రయత్నంతో మహబూబాబాద్ లో నర్సింగ్ వైద్య కళాశాల ప్రారంభించడం జరిగిందని ఇది పేద వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులతో కలసి పాల్గొన్న రాష్ట్ర అటవీ,దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు..



మేడ్చల్, అక్షిత బ్యూరో:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి పురపాలక పరిది లో శ్రీ గజాన హోమ్స్ నందు వినాయక నవరాత్రి ఉత్సవాలు నాలుగో వార్షికోత్సవాలలో భాగంగా కుమారి ఇషిక తన భరతనాట్యంతో భక్తులందర్నీ ఆకట్టుకోవడం జరిగింది. తను ఇంతకుముందు.రవీంద్రభారతిలో తన నృత్య ప్రదర్శనతో పలువురు ప్రముఖుల మన్ననలు పొందింది..ఈ కార్యక్రమంలో శ్రీ గజానన హోమ్స్ ఉత్సవ కమిటీ సభ్యులు.భక్తులు పాల్గొన్నారు..

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 03 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08




# రేవంత్ పర్యటనకు పక్కా ఏర్పాట్లు

## వేముల గ్రామానికి సీఎం రేవంత్

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఈనెల 3న మూసాపేట మండలం వేముల గ్రామంలో ఎస్ జిడి ఫార్మా కోజెంట్ టెక్నాలజీ రెండవ యూనిట్ ను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించ నున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్ పి డి జానకి తో కలిసి పరిశీలించారు. హెలిపాడ్ ఏర్పాట్లు, మీటింగ్ ఏర్పాట్లు, సౌండ్ సిస్టం ఏర్పాట్లు ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్ లు ఏర్పాటు ..మిగతా 2లో

# వేడెక్కిన సర్పంచ్ పోరు

## రిజర్వేషన్లపై ఉత్కంఠ

బీసీ రిజర్వేషన్ అమలైనట్టేనా !

గవర్నర్, రాష్ట్రపతి సహకరిస్తారా !!

( సింగం అరుణ్ )

2





## బ్యాడ్మింటన్ ఆట కాదు

# జీవిత పాఠం





**సవాళ్లను ఎదుర్కొనేలా స్ఫూర్తిని నింపే ఉత్తమ గురువు**

**గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ**

**"యోనెక్స్-సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : బ్యాడ్మింటన్ కేవలం ఒక ఆట మాత్రమే కాదని, జీవితానికి ఎన్నో పాఠాలను నేర్పే ఉత్తమ గురువు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బీఏటీ) అధ్యక్షుడు శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలోని హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో బీఏటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోనెక్స్ - సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2025" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కోర్టులో పడిన ప్రతిసారీ లేచి నిలబడే షటిల్ జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి మనకు గొప్ప స్ఫూర్తిని స్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రకాష్ పదుకొనె, పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, సైనా నెహ్వాల్, సాత్విక్, చిరాగ్, శ్రీకాంత్ వంటి దిగ్గజ క్రీడాకారులు బ్యాడ్మింటన్లో మన దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. అలాంటి గొప్ప క్రీడాకారులను ..మిగతా 2లో

# ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలి

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్లు జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిడబ్ల్యు ఎంసి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ..మిగతా 2లో

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

## ఎన్ఎఫ్ బిఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**గుండ్లపల్లి, అక్షిత న్యూస్ :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ లాంటివి వస్తున్నప్పటికీ ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ..మిగతా 2లో

## బ్యాడ్మింటన్ ఆట కాదు జీవిత పాఠం



**మొదటి పేజీ తరువాయి...**

స్ఫూర్తిగా తీసుకొని కేవలం పాయింట్ల కోసం మాత్రమే కాకుండా, దేశం కోసం ఆడాలని యువ క్రీడాకారులకు సూచించారు. మీ క్రమశిక్షణే అసలైన కోచ్ అని, నిరంతర పరిశ్రమే అసలైన స్పాన్సర్ అని, ఆత్మ విశ్వాసం, గెలవాలనే పట్టుదలే మీ అసలైన బలం అని వారికి మార్గ నిర్దేశం చేశారు. తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అత్యుత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల ప్రపంచ స్థాయి సౌకర్యాలను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, బీఏటీ ప్రధాన కార్యదర్శి, బ్యాడ్మింటన్ నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి





**మొదటి పేజీ తరువాయి...**

అమలు చేసే ఈ పథకం కింద ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లపై సమీక్షించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా మౌలిక వసతులు, ఓటర్లు, మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై తహసిల్దార్ శ్రీనివాస్ తో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులన్నింటిని విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవోకు పంపించాలని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి వంటగదిని, డైనింగ్, పరిసరాలను తరగతి గదులను తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడుతూ వివిధ కూరగాయలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాలపై వారికి అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజనం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, అయితే గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ఈ పథకం కింద సరైన దరఖాస్తులు రానందున నల్గొండ జిల్లాలో ప్రత్యేకంగా డ్రైవ్ లా నిర్వహించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1,2017 నుండి ఇప్పటివరకు కుటుంబ పెద్ద మరణించి ఉంటే ఆ కుటుంబానికి ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అందుతుందని తెలిపారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహసిల్దారులు వారికి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోలకు పంపించాలని చెప్పారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవో ఎస్ టి వెంకన్న ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

# వేడెక్కిన సర్పంచ్ పోరు

### రిజర్వేషన్లపై ఉత్కంఠ

### బీసీ రిజర్వేషన్ అమలైనట్టేనా !

### గవర్నర్, రాష్ట్రపతి సహకరిస్తారా !!

( సింగం అరుణ్ )

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి :** పల్లెల్లో పంచాయతీ పోరు వేడెక్కింది. నేతల్లో ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్లపై కసరత్తు మొదలైంది. పల్లెల్లో తుది ఓటర్ల జాబితా వెల్లడైంది. ఎన్నికల నోటిఫికేషన్ అధికారికంగా విడుదల కాకముందే నర్సంపేట నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల రాజకీయం వేడెక్కింది. సర్పంచ్ పదవి కోసం ఆశావహులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముందస్తు వ్యూహాలతో సిద్ధమవుతున్నారు. అయితే, రిజర్వేషన్ల ప్రకటన ఇంకా రాకపోవడంతో ఆశావహుల్లో, పార్టీల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏ కేటగిరీ నుంచి బరిలోకి దిగాలనే దానిపై స్పష్టత లేకపోవడంతో అందరూ వేచి చూస్తున్నారు. రిజర్వేషన్లు ఏ కేటగిరీకి వస్తాయో తెలియక, పలు కుటుంబం నుంచి ఒకటి ఒక్కరి కంటే ఎక్కువ మందిని ఎన్నికల బరిలోకి దింపేందుకు వివిధ పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. బీసీ, ఎస్సీ, ఓసీ, జనరల్ వంటి కేటగిరీల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పార్టీలు అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నాయి. రిజర్వేషన్లు రాగానే అభ్యర్థులను ప్రకటించేందుకు వీలుగా ఈ ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల టికెట్ల విషయంలో నాయకులకు, నాయకులకు మధ్య విభేదాలు కూడా తలెత్తుతున్నాయి.

**ప్రచారం మొదలెట్టిన ఆశావహులు:**

ఇప్పటికే టికెట్ ఖాయమని భావిస్తున్న కొంతమంది ఆశావహులు అనధికారికంగా ప్రచారాన్ని మొదలుపెట్టారు. గ్రామాల్లో చిన్న చిన్న సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటర్లను తమ వైపు ఆకర్షించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్ల ప్రకటన వెలువడిన తర్వాతే నియోజకవర్గంలో ఎన్నికల పోరు ఊపందుకోనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అప్పటివరకు ఈ ముందస్తు రాజకీయ



పరిణామాలు మండల ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

**బీసీ రిజర్వేషన్ అమలు అయినట్టేనాలి**

బీసీ సామాజిక వర్గంలో ఆశావాహులు ఎక్కువగా ఉన్నారు అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సంబంధిత మంత్రులు బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టి 42% రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. కానీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర గవర్నర్. రాష్ట్రపతి ఆమోదం తెలుపకుండా ఎలా రిజర్వేషన్ సాధ్యమవుతుందని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికలు లోపే రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సవాలుగా మారిన ప్రశ్న. ఎన్నికల లోపు రిజర్వేషన్ అమలు చేయించగలరా. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఉన్నందువలన. రాష్ట్రపతి సానుకూలంగా స్పందిస్తారా అనీ అనుమానాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలలో ప్రశ్నార్థికంగా మారిపోయింది. రిజర్వేషన్ అమలయితే 40 నుంచి 35 సంవత్సరాల కాలం నుండి స్థానిక సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేయాలని భావించిన వ్యక్తుల పరిస్థితి ఏంటి..? తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఎస్టీ లంబాడీలకు వారి తండాలను గ్రామాలు ఏర్పాటు చేయడం వలన సర్పంచిగా అవ్వడానికి ఎస్టీలకు అవకాశం వచ్చింది.. కానీ కొన్ని కులాలకు సంవత్సరాలు తరబడి రాజకీయం చేసిన సర్పంచ్ గా అవకాశం రావడం లేదు అని రాజకీయ నాయకులు రాజకీయం వల్ల మేము అన్యానికి గురయ్యామని వారు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనగా ఎన్నో సేవలు చేస్తున్నామని చెప్తుంది. ప్రతిపక్షం ఏం పని చేయట్లేదు సర్పంచ్ ఎన్నికలు ఎంపీటీసీ. జెడ్పీటీసీ అన్ని సీట్లు గెలుస్తామని ఎవరి ఊహలలో వారు తేలిపోతున్నారు. కానీ ఓటర్ల ఆలోచనలు వారి ఓట్లు ఎవరికి వేస్తారు అన్నది చూడాల్సి ఉంది.

## ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలి



**మొదటి పేజీ తరువాయి...**

అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ, చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కుడా ఛైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డితో కలిసి గతంలో పలుమార్లు సందర్శించి ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు చేయాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఏకవీర దేవి దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ పూర్తయిందని, ప్రధాన ద్వారం, రహదారి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలుపగా ఇంకను మిగిలి ఉన్న విద్యుత్, మంచినీటి, సూచిక బోర్డులు, గ్రామంలోని విగ్రహాలను సేకరించడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రపంచ పర్యాటక దినోత్సవం అయినా సెప్టెంబర్ 27 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ పర్యటనకు పక్కా ఏర్పాట్లు





**మొదటి పేజీ తరువాయి...**

చేయాలని, అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం సిద్ధంగా ఉంచాలని సూచించారు. హెలిపాడ్ ఏర్పాట్లపై ఆర్%డ%బి అధికారులను సూచనలు చేశారు. ఎస్పి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, డిఎస్పి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్లపై విధించిన 50% సీలింగ్‌ను ఎత్తివేసినందుకు రాష్ట్ర

# ప్రభుత్వానికి ధన్యవాదాలు...

**బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు**



**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:** బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలోని పూలే – అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతి బాపూలే – అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రభుత్వానికి బీసీ కులాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా కుల గణన, తో పాటు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తమే కాకుండా దేశ వ్యాప్తంగా ప్రభుత్వాలను కదిలించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల దేశంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కల్లో కులగనన చేస్తామని ప్రకటించడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగనణ చేసి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టే విధంగా బీసీ సంఘాలు, కుల సంఘాలు కృషిచేసినాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినటువంటి బిల్లును గవర్నర్ ఆమోదం తెలియజేసి బీసీ సమాజానికి న్యాయం చేస్తారని వారిపై విశ్వాసం ఉందని అన్నారు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా బీసీలు వివిధ రంగాలలో అవకాశాలు లేకపోవడం వల్ల ఓట్లకే పరిమితం కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ఈ రిజర్వేషన్లను ఆమోదం తెలిపితే బీసీ లోని అన్ని కులాలు అన్ని రంగాలలో అవకాశాలు పొందే విధంగా ఉంటారని అన్నారు. ఈ బిల్లు కు సహకరించినటువంటి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ పార్టీలకు వారు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టువంటి బిల్లులను ఎవరైనా రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుకెళ్లిన, వ్యతిరేకించిన, వారు బీసీ ద్రోహులుగా చూడబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, తుమ్మ చంద్రమౌళి, కడెం లింగయ్య ఎల్లెంల యాదగిరి, చేను శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, పులి మామిడి సోమయ్య, పులి మామిడి బిక్షం, ఈశ్వర్ చారి, చింతకింది సోమ నారాయణ, గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, సుంకరి కిరణ్, పులిమాటి వెంకన్న, వంగరి సోమకృష్ణ, రూపాని వెంకన్న, పోదిల కృష్ణ, ముద్దంగుల రాజు, రాపని రమేష్, సంపంగి పరశు రామ్, ముద్దంగుల రాములు, వంగరి కిషన్, వెంగలి మధు, మద్దూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల మనిషి వైఎస్ రాజశేఖరరెడ్డి

**పట్టణ అధ్యక్షులు ఎండి. జమీరుద్దీన్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనిషి అని పట్టణ అధ్యక్షులు ఎండి. జమీరుద్దీన్ అన్నారు.మంగళవారం నాడు పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద ఆయన 16 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి అడుగడుగునా పాటుపడిన నాయకుడు వైఎస్సార్ అని తెలిపారు. రైతులకు రైతుబంధుగా నిలిచి, ఆరోగ్యశ్రీ, విద్య, గృహ నిర్మాణం వంటి అనేక ప్రజా పథకాల ద్వారా లక్షలాది మందికి అండగా నిలిచారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, అప్పం లక్ష్మీ నర్సు,కొత్తపల్లి అబ్రహం కుమార్, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్ ,కొమ్ము శేఖర్,శీను,రిజ్వాన్ ఉపేందర్,నోముల విష్ణు, నోముల కృష్ణ,అంజయ్య,జమాలుద్దీన్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**పార్టీ సభ్యులకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ**

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు నర్సంపేటలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన







ఈ వేడుకలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా మేరుగు శివకోటి యాదవ్ మాట్లాడుతూ, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీ సభ్యుల భద్రత కోసం ప్రవేశపెట్టిన రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ ఐడీ కార్డులను కార్యకర్తలకు అంద జేశారు. ఈ బీమా రక్షణ కవచం పార్టీ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓర్సు రాజేందర్, గంగుల రంజిత్, ఉడుగుల క్రాంతి కుమార్, షేక్ హుస్సేన్, రోడ్ల శ్రీకాంత్, గాండ్ల అరుణ్, డేవిడ్, కార్తీక్, లహరి, మిలాన్, రమేష్, రిత్విక్, రాంబాబు, నాగరాజు, రణదీప్, రవి, భార్గవ్, సతీష్, సందీప్, రాజు, రాకేష్, భరత్, పవన్, కల్యాణ్, శివ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ ఏర్పాట్లు చేశామో అక్కడే నిమజ్జనం



**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 02, అక్షిత న్యూస్:** గణపతి నవరాత్రి ఉత్సవాల అనంతరం చేపట్టే కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో ఎక్కడైతే ఏర్పాట్లు చేశామో అక్కడే నిమజ్జనం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సద్దల చెరువు (మినీ ట్యాంక్ బండ్) వద్ద గణేషుడి నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ నరసింహా తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఈ నెల 5, 6 తేదీలలో నిర్వహించే గణేష్ నిమజ్జనానికి పటిష్ట మైన ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా పరిధిలో నిమజ్జనానికి సంబంధించి ఆర్డీఓ, డీఎస్పి, మున్సిపల్ కమిషనర్ అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే మండల వ్యాప్తంగా, మున్సిపాలిటీ పరిధిలో గల కోదాడ, హుజూర్నగర్ తిరుమలగిరి లో ఎక్కువ విగ్రహాలు వస్తే ప్రణాళికలు సిద్ధం చేసుకుని రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ , సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు తలెత్తకుండా విగ్రహాలు ఒకదాని వెనుక ఒకటి వరుస క్రమంలో వచ్చేలా చూసుకోవాలన్నారు. ఫిషరీస్, ఫైర్, ఇరిగేషన్ శాఖల అధికారులు గజ ఈత గాళ్లను రెండు రోజులకు గాను 24 గంటల పాటు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

## రసాయన శాస్త్రంలో దివ్యకుమార్ వేమూరికి పీహెచ్ డీ...



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దివ్య కుమార్ వేమూరి డాక్టరేట్ కు అర్హత సాధించారు.యాంటీవైరల్ డ్రగ్స్ లో మలినాలను గుర్తించడం,అంచనా వేయడం కోసం లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతుల అభివృద్ధి,ధ్రువీకరణపై అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు .ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం ధృవీకరించిన లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతులు ఎల్సీ–ఎంఎస్ విశ్లేషణ ద్వారా గుర్తించిన మలినాలతో పర్యావరణ ఒత్తిడి కారకాల వల్ల కలిగే క్షీణతను గుర్తించడానికి రూపొందించినట్టు తెలిపారు.ఔషధ పరిశ్రమలో ఔషధ నాణ్యత,భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో ఈ పని విలువైన సహకారాన్ని అందిస్తుందన్నారు. డాక్టర్ దివ్యకుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్. డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ మహా సభను విజయ వంతం చేయాలి

**అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల కమిటీ అధ్యక్షులు గుగ్గిళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శి జానపట్ల జయరాజు.**



**ములుగు, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు డా. జె బి రాజు, రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ అవిలయ్య ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ మహాసభను విజయవంతం చేయాలని మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుగ్గిళ్ళ సురేష్ , జానపట్ల జయరాజు తెలిపారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవలసిన బాధ్యత అన్ని సామాజిక వర్గాల మీద ఉందని గుర్తు చేశారు. ఈ మహా సభను అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులతో ఏర్పాటు చేయటం జరుగుతుంది కావున మండలము లోని అన్ని సామాజిక వర్గాల వారు, అంబేద్కర్ అభ్యుదయ వాదులు, యువజన సంఘం నాయకులు హజరై విజయ వంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి, పూసల నర్సింహారావు, జాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాలకు మెరుగైన వైద్యం అందించాలని వినతిపత్రం అందజేత

**బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలంలోని ప్రజలకు సీజన్ వల్ల వచ్చే వ్యాధులు కు మెరుగైన వైద్యం అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు. మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రాజేష్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 15 రోజులు గా మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు డెంగ్యూ మలేరియా విష జ్వరలతో భాదపడుతున్నారు అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో రోజు రోజుకు ఓపి పెరుగుతుంది అని అన్నారు. ఒక్క రోజు 300 ఓపి ఉంటే అందులో దాదాపు 100 వైరల్ జ్వరం తో వస్తున్నారని తెలిపారు.

వారికి మెరుగైన వైద్యం తో మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలి అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం పై దృష్టి సారించి ప్రజలను రోగుల బారి నుంచి కాపాడలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బజా రామకృష్ణ ఉపాధ్యక్షులు కొండ హర్ష వర్ధన్ మహిళా మోర్చా మండల అధ్యక్షులు కందరబోయిన వెంకటరమణ ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరాత్నం మండల నాయకులు గొపి నాగసాయి సూరిబాబు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**వరంగల్ సీపీ**

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళ వారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యా



ప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సిం గ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించా లంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిం చాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు,



మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకిం చాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య వర్ధన్నపేట సిఐ శ్రీనివాస్, రావు ఎస్.ఐలు సాయి బాబు, రాజు పాల్గొన్నారు.

# కాల్వోడ్డు గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఘాట్ ను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా నగర మేయర్ నీరజ సంభాని ఉత్సవ కమిటీ వారితో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉదృతి దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యమ్నయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ కృష్ణలాల్, అనిల్, శ్రీనివాస్ రావు, సంభాని ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహూటి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ ప్రతినిధులను నియమించిన క్రైస్తవ హక్కుల రక్షణ సమితి





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బిషప్ డా. అమృత్ కుమార్‌ను జాతీయ సాంస్కృతిక సంయుక్త కార్యద ర్శిగా రమణ తిమోతిని జాతీయ మీడియా ఇన్‌చార్జిగా నియమించారు. ఈ నియామక ఉత్తర్వు లను సమితి జాతీయ అధ్యక్షుడు మరియు వ్యవ స్థాపకులు బిషప్ డా. యిర్మీయా జారీ చేశారు. ఈ సందర్భ ంగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షులు సౌత్ ఇండియా ఇన్‌చార్జి బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయమైన దాడులను ప్రతి భారతీయ పౌరుడు మానవత్వంతో ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండకు చెందిన బిషప్ డా. అమృత్ కుమార్‌కు సాంస్కృతిక సంయుక్త కార్యదర్శి పదవి, రమణ తిమోతికి మీడియా కన్వీనర్ పదవికి సంబంధించిన నియామక పత్రాలను అధికారికంగా అందజేశారు. పాస్టర్ సునీల్ పిడుగు జాతీయ ప్రతినిధి మాట్ల డుతూ క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండించడం మాత్రమే కాకుండా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి రాజ్యాంగబద్ధమైన శాంతియుత ఉద్యమాలు జరపనున్నామని తెలిపారు. అనంతరం ఆయన కొత్తగా నియమిం చబడిన నాయకులకు అధికారిక గుర్తింపు కార్డులను అందజేశారు. పాస్టర్ నెహెమ్యా జాతీయ మీడియా కన్వీనర్ మాట్లాడుతూ ఇటీవల దేశంలోని అనేక ప్రాంతాలలో క్రైస్తవులపై దాడులు పెరుగుతున్నాయని ఇటువంటి సంఘటనలు వ్యక్తుల మౌలిక స్వేచ్ఛను హరించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులపై కేసులు నమోదు చేయడంలో కూడా ప్రభుత్వాలు వెనకడుగు వేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో బిషప్ డా. అమృత్ కుమార్ రమణ తిమోతి జాతీయ అధ్యక్షుడు కమిటీ సభ్యులకు తమపై నమ్మకం ఉంచి జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ క్రైస్తవ హక్కుల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

**నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం**

**ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**

**నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి.**

**సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి. అనురాధ**





**దుబ్బాక అక్షిత ప్రతినిధి:** దౌల్తాబాద్ మండలం కేంద్రంలో 16 సీసీ కెమెరాలు సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి. అనురాధ మంగళవారం ప్రారంబి ంచారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు, అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల కేంద్రంలో ముఖ్యమైన చౌరస్తాలలో మరియు ఎంట్రీ, ఎగ్జిట్ 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు, నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం,నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఉండి పనిచేయని సిసి కెమెరాలు విషయంలో మరియు నూతన సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి ఆవరణలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానా స్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియోట్యాగింగ్ ద్వారా సిద్దిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసే తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఒక కెమెరా రోడ్డు వైపు పెట్టుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు ఎన్నో లక్షల డబ్బులు ఖర్చు పెట్టి షాపులు పెడతారు 20 నుండి 30 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగినా దొంగతనం జరిగిన నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు.

**ఫైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.**

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దౌల్తాబాద్ బస్టాండును ఎస్ఐ అరుణ్ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తీసివేసి, బస్టాండ్ ఆవరణంలో ఎత్తు పల్లాలు లేకుండా మొరం పోయించినాడు, మరియు బాత్రూమ్స్ లైటింగ్ నీటుగా చేయించడం వల్ల ఇప్పుడు బస్సులు వచ్చి పోతున్నాయి. బస్టాండ్ ను సందర్శించి సందర్శించిన పోలీస్ కమిషనర్ ఎస్ఐ ని అభినందించారు.గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారికి అందిస్తున్న ఫుడ్ మెనూ అడిగి తెలుసుకున్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించారు ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని యూత్ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ అరుణ్ కుమార్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు భద్రయ్య, రాములు, అశోక్, లాల్, రమేష్, నరసింహారెడ్డి, ఎల్లయ్య మరియు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు, ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై బీఆర్ఎస్ పోరు

**సీఎం దిష్టిబొమ్మ దహనం**

**పోలీసులతో తోపులాట**





**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం నర్సంపేట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో నెక్కొండ, చెన్నారావుపేట, మరియు నల్లబెల్లి మండల కేంద్రాల్లో ఈ నిరసన ప్రదర్శనలు జరిగాయి.ఈ నిరసన ప్రదర్శనల్లో కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. దీనిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిరసన కారులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ రోడ్లపైకి వచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయబోగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది.ఈ సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరంపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మరియు బీజేపీ డైరెక్షన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కుతోందని విమర్శించారు.తెలంగాణ కోసం పోరాడిన కేసీఆర్‌పై కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని నాయకులు హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నెక్కొండ, చెన్నారావుపేట, నల్లబెల్లి మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కు స్వాగతం పలికిన ఎర్నేని బాబు



**కోదాడ అక్షిత ప్రతినిధి** నియోజకవర్గ అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేస్తు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్న సందర్భంగా ఈరోజు కోదాడ పర్యటనలో భాగంగా పట్టణానికి విచ్చేసిన పౌరసరఫరాల , భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ని ఎలిఫ్యాడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు

# 42% శాతం బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వంనిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

**జాతీయ బిసి సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు వల్లెపు మాధవరావు...**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ సమక్షంలో అసెంబ్లీలో తీర్మానం చేయడం సాగతిస్తున్నామని శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు మాధవరావు పత్రిక ప్రకటన లో తెలిపారు . రెండోసారి గవర్నర్ దగ్గరికి చేరిన బిల్లు మొదటిసారి అమలు చేయలేక పోయారని. రెండోసారైనా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ అమలు చేసే తీరాలని . అసెంబ్లీలో తీర్మానం చేసి సమయం వృధా చేసే విధంగా వారి కార్యాచరణ ఉండకూ దదని. రిజర్వేషన్ కల్పించడం వలన బీసీలకు విద్య. ఉద్యోగం . రాజ్యాధికారంలో వాటా కోసం ఎం.పీ రాజ్య సభ ఆర్ కృష్ణయ్య, బిసి ప్రజలు సంవత్సరాల తరబడి ఉద్యమాలు చేస్తున్నామని. అసెంబ్లీ తీర్మానంతో పబ్బం గడపకుండా 10, రోజుల వ్యవధిలో గవర్నర్, కేంద్రంలో బిల్లు ఆమోదించి తెలంగాణ బిసి ప్రజలకు న్యాయం చేయాలని అధ్యక్షులు వల్లెపు మాధవరావు కోరారు.

# అన్నదానం...మహా అన్నదాన

**ఎస్ఐ కైకూరి నరేష్**



**త్రిపురారం, అక్షిత న్యూస్ :**త్రిపురారం మండలం అడవిదేవులపల్లి రోడ్డులో గణేష్ నవరాత్రుల్లో భాగంగా అన్న వితరణ కార్యక్రమంను ప్రారంభించిన ఎస్సై కైగూరు నరేష్. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో భగవంతుని తొమ్మిది రోజులు పూజించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనంలో పాల్గొనాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అణువుల శ్రీనివాసరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వనుముల వెంకటరెడ్డి, పిబి రవి,కరుణాకర్ పొలగాని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది

**తోగటి వేలాద్రి హైమావతి**



**అక్షిత న్యూస్ మునగాల** మునగాలఅన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపన అధ్యక్షుడు తోకటి వేలాద్రి హైమావతి అన్నారు మండల కేంద్రము పోలీస్ స్టేషన్ఆవరణలో సేవ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమమును అన్నదాతలైన వేలాద్రి హేమవతి దంపతులు, రాఘవేంద్ర కుమార్ మనోహర్ కుమార్.పాల్గొని ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారందానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు.ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారికడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారుగణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నార.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధం సైదులు,సేవ యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బొమ్మల గుడిలో అన్నదానం



**వరంగల్, అక్షిత బ్యూరో:** మంగళవారం వేణు రావు కాలనీ బొమ్మల గుడి దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పురాతన గణపతి దేవాలయం కోరిన కోర్కెలు అనుకున్న పనులు జరుగుతాయనీ అన్నదాన కార్యక్రమానికి 24,25 వ డివిజన్ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం. మట్టెవాడ సభ్యులు దాతల సహాయంతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్. విచ్చేసి ఈ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# వినాయక మండపం వద్ద అన్నదానం






**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** గణపతి నవరాత్రులు పురస్కరించుకొని భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో జై బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మంగళవారం పచ్చిమట్ల పావని నరేంద్ర గౌడ్ వారి కుమారులు అన్నదాన కార్యక్రమ నిర్వహించారు అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు యూత్ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా యూత్ సభ్యులు అన్నదానం చేసిన కుటుంబం సభ్యులకు శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జై భజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ మహిళలు పాల్గొన్నారు

# దేశానికి అన్నం పెట్టే అక్షయ పాత్ర

# కాళేశ్వరం ప్రాజెక్ట్...

**కేసీఆర్ ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు పై బురద**

**నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన ప్రదర్శన బైటాయింపు**

**ఘోష్ కమిషన్ నాటకం**

**తెలంగాణను సాధించిన కేసీఆర్ పై కక్ష సాధింపు**

**బిజెపి కుట్ర పూరిత రాజకీయాలు**

**బిజెపి కాంగ్రెస్ కుట్రతోనే కాళేశ్వరంపై సీబీఐ విచారణ**

**ప్రజాక్షేత్రంలో నిజాయితీని నిరూపించుకుంటాం**

**పటాన్‌చెరు బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** కాళేశ్వరంపై ప్రాజెక్టుపై బిజెపి కాంగ్రెస్ పార్టీలు కుట్రలు చేసి కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారని పటాన్‌చెరు బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనుసైగలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు మూసివేదేయంతో పాటు కెసిఆర్, హరీష్ రావులపై కుట్రతోనే సిబిఐ విచారణ ఆదేశించారన్నారు.బిజెపి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ రాజకీయాలను తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అని,లక్షల ఎకరాలకు నీరందిస్తూ రైతులకు ప్రాణాధారంగా నిలుస్తోందని గుర్తు చేశారు.అలాంటి ప్రాజెక్టును బిజెపి,కాంగ్రెస్ పార్టీలు సీబీఐ విచారణకు అప్పగించడం రైతు శ్రేయస్సుపై ఉన్న ద్వేషానికి నిదర్శనమని విమర్శించారు.కాంగ్రెస్ కుట్రలతో తెలంగాణను వెనక్కి నెట్టడం సాధ్యం కాదని,రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం ఉంచారని స్పష్టం చేశారు.రైతు బంధు,రైతు బీమా,24 గంటల ఉచిత విద్యుత్,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ,దళిత బంధు, ఆసరా పెన్షన్లు,కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ,కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వంటి పథకాలు కేసీఆర్ దూరదృష్టి నాయకత్వ ఫలితలని గుర్తు చేశారు.ఈ పథకాల వల్లే తెలంగాణ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని,కాంగ్రెస్ పార్టీ వాటిని మూసివేయడానికి కుట్రలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల మద్దతుతో కేసీఆర్ ఎప్పటికీ తెలంగాణ రైతుల,ప్రజల కోసం పోరాడతారని, ఆయనకు బలమైన అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై కక్ష పెంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని నిరాదా రమైన నిందలు మోపి ఆయన్ను అరెస్టు చేస్తే తెలంగాణ అగ్నిగుండంగా మారుతుందని అన్నారు.కెసిఆర్ అపర భగీరథ యత్నానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిలువెత్తు నిదర్శనం అన్నారు. దేశానికి మార్గదర్శకం చేసిన సాగునీటి పాటమని ,తెలంగాణ జాతికి విశ్వకృతి తెచ్చిన కీర్తి కిరీటమనీ అభివర్ణించారు.చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధిలో దేశంలో కెల్లా అగ్రభాగాన నిలిపి కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ సాగునీటిని పారిస్తే,కాంగ్రెస్ విషం పారిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్,తెలంగాణ ఉద్యమ కారుడు జిన్నారం వెంకటేశం గౌడ్,అడ్వకేట్ ఓం ప్రకాష్,శ్రీధర్ చారి,బాల్ రెడ్డి,అంజయ్య యాదవ్, రాములు గౌడ్,గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు యాదవ్,బండ్లగూడ టౌన్ ప్రెసిడెంట్ భరత్,ఐలాపూర్ మాణిక్ యాదవ్,ఎండిఆర్ ఫౌండేషన్ పృధ్విరాజు,శ్రీనివాస్ రెడ్డి,అమీన్‌పూర్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్, శ్రీశైలం,చెన్నా రెడ్డి,సురేందర్ గౌడ్, శివరాజు,కొత్తపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర పాలకులారా రైతన్నకు యూరియా బాధలు తప్పించండి

**బిఆర్ఎస్ హుజుర్నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి**




**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.** కేంద్రంలో,రాష్ట్రంలో జెండాలు మారిన,అజెండాలు మారిన,ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా రైతా గానికి తిప్పలు తప్పడం లేదని, ఇంకా ఎన్నాళ్ళు ఈ రైతుల గోస అని నవీన్ కుమార్ ప్రశ్నించారు.మంగళవారం నాడు ఆయన నేరేడుచర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం నందు యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడుతున్న రైతుల గోసను చూసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం యూరియా కోసం రైతుల పడుతున్న నరక యాతన చెప్పనలవి కాదని యూరియా విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని,నిజానికి యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని, కానీ కేంద్ర ప్రభుత్వం మేము ఇవ్వాల్సిన ఏరియా కంటే ఎక్కువ ఇచ్చామని వారు ప్రకటిస్తే ఇవ్వాల్సిన కోట ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని,ఇందులో నిజా నిజాలు అవసరం ఉన్నారని,అందువల్ల ఒక కమిషన్ వేసి ఎవరు తప్పు చేశారో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరు తప్పు చేశారో ఆ పార్టీని నిర్బంధంగా త్రోసిపుత్చాలని ఆయన పిలుపునిచ్చారు. నీచ రాజకీయాలకు పాల్పడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు రైతాంగం తగు బుద్ధి చెప్పాలని, రైతాంగం జీవితాలతో ఆటలాడుతున్న పాలకుల దమన నీతికి తగు గుణపాఠం ఈ నెలలోనే నేర్పాలని, వ్యవసాయ శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నాయకులు పల్లెపంగు నాగరాజు, రాంరెడ్డి,ఇంజమూరి శంకర్, పగిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామానగరం గ్రామసమస్యలపై స్పందించిన సత్తుపల్లి ఎంపీ ఓ టి.కృష్ణ



సత్తుపల్లి, అక్షిత న్యూస్ : సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామని, ముఖ్యంగా వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలు ఇతర ముఖ్యమైన సమస్యలన్నీ మూడు నాలుగు రోజుల్లోనే పరిష్కారం చేస్తామని సత్తుపల్లి ఎంపీ ఓ మరియు రామానగరం గ్రామ స్పెషల్ ఆఫీసర్ టి.కృష్ణ అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన ఫలితంగా సత్తుపల్లి ఎండిఓ సి.హెచ్.ఆర్. నాగేశ్వరావు దృష్టికి సమస్యలు తీసుకు పోవడంతో స్పందించిన ఎండిఓ గ్రామసభ నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశం చడంతో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం పి ఓ కె.కృష్ణ మరియు గ్రామ కార్యదర్శి వెంకట కృష్ణ ఆధ్వర్యం లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆ గ్రామంలో ఉన్న సమస్యలను ఎంపీ ఓ మరియు స్పెషల్ ఆఫీసర్ టి.కృష్ణ దృష్టికి తీసుకెళ్లడం తో రెండు మూడు రోజుల్లో సమస్యలు పరిష్కారం చేస్తామని, ముఖ్యంగా వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని నీళ్లు ఎక్కడికి అక్కడ నిల్వ వుండి దోమలు ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయని, విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసి అదే విధంగా దోమల మందు పిచికారి చేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మెయిన్ రోడ్ లో డ్రైనేజీ పూడిపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని జెసిబి లేదా ట్రాక్టర్ ద్వారా సరి చేయించాలని తదితర డిమాండ్స్ సిపిఐ నాయకులు ఎంపీ ఓ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తామని ,మిగతా సమస్యలు మూడు నాలుగు రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ టి.కృష్ణతో పాటు గ్రామ కార్యదర్శి వెంకట కృష్ణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సిపిఐ నాయకులు పాలకుర్తి వీరయ్య, ఎర్ర జల రాజశేఖర్, సిరిసాని లక్ష్మీకాంత, పిల్లి రమణ, కొండ జయరాజు, మోటపోతుల నాగేశ్వరావు, గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మాజీ ఎంపీపీ చింత కవిత



కోదాడ అక్షిత ప్రతినిధి
కోదాడ పట్టణంలోని 25 వార్డు బిఆర్ఎస్ నాయకులు చింతల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఈరోజు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఇట్టి పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నహీం పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రులకు ప్రతి ఒక్కరు ప్రోత్సాహం కల్పించాలని హిందూ దేవాలయాలకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని ఆమె అన్నారు గణేష్ ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మామిడి రామారావు కర్ల సుందర్ బాబు సుంకర అభి సుంకర అజీధర్ నాయుడు మాదాల ఉపేందర్ నాయుడు జానీ ఆర్ట్స్ బుచ్చిబాబు వేముల వీరబాబు చలి కంటి వెంకట్ గొర్రె రాజేష్ కర్ల నర్సయ్య కుడుముల సైదులు గద్దం యేసు మువ్వా గోపాలకృష్ణ బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి



కోదాడ అక్షిత ప్రతినిధి జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్నఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య,,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు ధన మూర్తి, కాంపాటి శ్రీను, పిడతల శ్రీను,గంధం యాదగిరి, కట్టె బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, నెమ్మది దేవమణి, సైదా నాయక్, వీరారెడ్డి, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, జనార్ధన్, ఖాజా గౌడ్, గంధం పాండు, సైదిబాబు, ఖలీల్, మునీర్, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు... రత్నం

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలు

## 66 కేజీల కేకుతో వేడుకలు నిర్వహించిన ఎల్గని వెంకటేష్ గౌడ్



మొయినాబాద్, అక్షిత న్యూస్ : నిత్యం ప్రజా సేవలో ఉండే చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు రత్నం అందరివాడని ఆయనకు అందరి సహాయ సహకారాలు అందించాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ రత్నం నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నాడని గుర్తు చేశారు. ఆయన చేవెళ్ల ప్రాంతానికి ఎంతో సేవలు చేశారని మళ్లీ ఆయన సేవ చేసే భాగ్యం చేవెళ్ల ప్రజలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడు తూ ప్రజా సేవకే తన జీవితం అంకితం చేస్తానని ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం కృషి చేస్తానని.. నియోజకవర్గ ప్రజల ఆధారాభిమానాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని చేవెళ్ల బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పేర్కొన్నారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం నుంచి తన కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సభను పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలతో జన్మదిన వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 66 కేజీల భారీ కేకును ఆయన కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజా భూపాల్ గౌడ్ పాల్గొని రత్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న వ్యక్తిని రాబోయే కాలంలో అందరూ ఆదరించాలని ఆకాంక్షించారు. బీజేపీ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని... తెలంగాణలో రాబోయేది బీజేపీ అని చెప్పారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని.. ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని చెప్పారు. ప్రజల ఆధార అభిమానాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు. తన జీవితాంతం ప్రజల పక్షాన ఉంటానని తన జీవితం ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తానని చెప్పారు. తన జన్మదినం సందర్భంగా వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు పార్టీలోనే ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పోరాటం చేస్తూనే ఉంటానని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల బీజేపీ నాయకులు గురుగు రాజు, రత్నం అలియాస్ రామచందర్, చేవెళ్ల నియోజకవర్గం సంబంధించిన వివిధ మండలాల బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకు అతీతంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము



రామన్నపేట అక్షిత ప్రతినిధి పంచాయతీ కార్మికులకు బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని పంచాయతీ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరికంటి రాము అన్నారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామ పంచాయతీ కార్మికులతో ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు.అనంతరం మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము మాట్లాడుతు గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారు చాలీచాలని జీతాలతో బతుకులు భారంగా మారాయి మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు 5 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు వారికి వెంటనే జీతాలు చెల్లించాలి. గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో లేని వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలి కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలి 51 జీవోలు రద్దు చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి మల్టీపర్పస్ విధానాన్నికాకుండా రంగాలవారీగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26వేల వేతనం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో మహిళకు కన్వీనర్ మంచాల రేణుక చిన్న లచ్చి స్వామి ఉప్పునూత నరసింహ బొడ్డు సాలయ్య చిత్రకంటి శోభ గాదె ముత్తమ్మ జింక లక్ష్మమ్మ ములకలపల్లి జయమ్మ మట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# నెక్కొండలో యువత యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

## టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నెక్కొండ పట్టణంలో యువత యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించగా, ఎస్.ఐ. మహేందర్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భక్కి అశోక్ ఆయనతో కలిసి పాల్గొన్నారు.నెక్కొండలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. అన్నదాతలను, నిర్వాహకులను రంజిత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో యువతకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ తో పాటు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, యువత యూత్ అధ్యక్షులు శ్రీరంగం సంపత్ తో పాటు చల్ల శ్రీపాల్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, రావుల తిరుపతి రెడ్డి, మెట్టు నరసింహారెడ్డి, కొల్లి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.** సరికొప్పుల నాగేశ్వరరావు అధ్వర్యం లో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. హుజూర్ నగర్ నియోజక వర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని ప్రధాన కూడలి వద్ద, హుజూర్ నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు అధ్వర్యం లో పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలు నిర్వహించడం జరిగింది. భారీ కేక్ కట్ చేసి , కేక్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో 100 శాతం విజయం తో దేశం లోనే గొప్ప విజయాన్ని అందేలా వ్యూహం రచించి,కూటమి విజయం లో ప్రముఖ పాత్ర వహించింది జనసేన పార్టీ అని తెలియ చేశారు. రాబోయే రోజుల్లో కూడా జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తి గా ఎదిగేలా పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారు అని తెలియ చేశారు.ఈ జన్మదిన కార్య క్రమంలో వాసు నాయడు,కొమ్మరాజు శ్రీను, నాగ చారి, సాయి చరణ్, అంజి, విజయ్,ఆనంద్,యూసుఫ్, మహేష్, ప్రతాప్, వంశీ మరియు జనసైనుకులు తదీ తరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో 'కిశోర రక్ష' కార్యక్రమం

## బాలికల సమస్యలపై అధికారుల సమీక్ష



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నెక్కొండ మండలంలో కిశోర బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారికి సంపూర్ణ రక్షణ కల్పించడానికి అధికారులు, వివిధ సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు ఒక ప్రత్యేక సమావే శాన్ని నిర్వహించారు. మండల సమాఖ్య కార్యాల యంలో జరిగిన ఈ సమావేశానికి మండల సమాఖ్య కార్యదర్శి రేణుక అధ్యక్షత వహించారు. కిశోర రక్ష' కార్యక్రమంలో భాగంగా, బాలికలు ఎదుర్కొంటున్న ఆరోగ్య, సామాజిక, మానసిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా, పోషకాహార లోపం, రక్తహీనత, రుతుక్రమ సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి ఆరోగ్య పరమైన అంశాలపై దృష్టి సారించారు. అలాగే, బాల్య వివాహాలు, లింగ వివక్ష, లైంగిక వేధింపుల వంటి సామాజిక సమస్యల గురించి కూడా చర్చించారు.

ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిలింగ్ అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా, బాలికల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ శాఖలు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవచ్చో కూడా చర్చించారు.సమావేశం ముగింపులో, మాద కద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. బాలికలను ఈ దురలవాట్ల నుంచి కాపాడాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్ఐ మహేందర్, డీపీఎం అనిల్ కుమార్, ఎంఈఓ రవికుమార్, ఏపీఎంలు కిరణ్ కుమార్,

రాజు, ఎంపీఓ, ఏపీఓ జాకబ్, మెడికల్ ఆఫీసర్ మౌనిక, ఐసీడీఎస్ సూపర్వైజర్లు హేమలత, భాగ్య, నజ్మా బేగం,

సీసీలు, వీఓఏలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ భారీ నిరసన





**వరంగల్, అక్షిత బ్యూరో:** బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు, సీబీఐ విచారణ నిర్ణయానికి వ్యతిరేకంగా వరంగల్ చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు, రైతుల ప్రాణాధారమణి కేసీఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాలు సస్యశ్యామలమయ్యాయనీ రైతుల చెమటతో పండిన పంటలు నిండుగా పండాయనీ కానీ విచారకరం ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతుల మేలు పక్కన పెట్టి, ఏపీ సీఎం చంద్రబాబు తొత్తుగా మారి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్నారన్నారు. సీబీఐ విచారణ పేరుతో ప్రాజెక్టును కేంద్రానికి తాకట్టు పెట్టి, రాష్ట్ర గౌరవాన్ని, రైతుల భవిష్యత్తును రాజకీయాల బలి పీఠంపై ఉంచార న్నారు ఇది క్షమించరాని తప్పన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు పరిధిలోని 24 డివిజన్ల సంబంధించిన కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జిలు ముఖ్య నాయకులు విభజన నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఘనంగా మహానేత వైఎస్ఆర్‌కి ఘన నివాళులు

## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి మండలంలోని మంగళవారం మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి .16 వ వర్ధంతి సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులుకొమ్మూరిప్రతాపరెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవని శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ మన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ఎప్పటికీ సజీవంగా ఉంటారని అన్నారు.వారి పరిపాలన ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శనీయం అని అన్నారు. వారు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోమంది రైతుల, నిరుపేద కుటుంబాల జీవితాలో వెలుగులునింపాయని.వారి లాంటి ప్రజా నాయకులు మళ్ళీ రారుఅన్నారు.వారి సిద్ధాంతాలను బావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగిత శ్రీనాథ్ రెడ్డి, లింగంపల్లి కనకరాజు, జంగని రవి, స్వాములపల్లి రమేష్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, గొల్లపల్లి కనకయ్య, బత్తిని నర్సింలు, జనగాం శ్రీకాంత్, చింతల పరశురాములు, ఏర్పుల రాజు, గుండ మహేష్, ఉప్పల వంశీకృష్ణ, చింతల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.